RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 193 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

మంగళవారం
15, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఎలక్ట్రానిక్ పరికరాల మార్గదర్శకాల పిటిషన్

**కేంద్రం స్పందించకపోవడంపై సుప్రీం అసహనం**

**కేంద్రానికి 25వేల జరిమానా విధింపు**

**న్యూఢిల్లీ,నవంబర్14(ప్రజామంటలు):** ఎలక్ట్రానిక్ పరికరాల మార్గదర్శకాల పిటిషన్‌పై కేంద్రం ప్రతిస్పందించక పోవడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రూ. 25,000 జరిమానా విధిస్తున్నట్లు సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకునే 2లో





## డిసెంబర్‌లో పార్లమెంట్ శీతకాల సమావేశాలు

- కొత్త భవనంలోనే బడ్జెట్ సమావేశాల నిర్వహణ
- కసరత్తుచేస్తున్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ,నవంబర్14(ప్రజామంటలు):** పార్లమెంట్ శీతాకా సమావేశాలను డిసెంబర్‌లో నిర్వహించే అవకాశం ఉంది. శీతాకాల సమావేశాలు డిసెంబర్ మొదటివారంలో ఉండొచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. పార్లమెంట్ కొత్త భవనాన్ని లాంఛనంగా ప్రారంభించి..శీతాకాల సమావేశాలు నిర్వహించాలని మోడీ సర్కార్ తొలుత భావించింది. అయితే లక్ష్యానికి అనుగుణంగా కొత్త భవన నిర్మాణ పనులు పూర్తికావటం లేదు. దాంతో ఇప్పుడున్న పార్లమెంట్ భవనంలోనే శీతాకాల సమావేశాలు డిసెంబర్ 7 నుంచి 29 వరకు నిర్వహించాలని కేంద్రం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సాధారణంగా మిగతా... 2లో

# మళ్లీ గెలుపే లక్ష్యం!

- పార్టీ నేతలకు నిర్దిష్ట బాధ్యతల అప్పగింత..
- అందరూ ప్రజల మధ్యే ఉండాలని నిర్దేశం
- పనితీరు మెరుగుపడకుంటే వేటు ఖాయం..
- నేటి టీఆర్ఎస్ సమావేశం అజెండా ఇదే!
- బీఆర్ఎస్ కార్యాచరణపైనా కేసీఆర్ చర్చ..
- 1న మహబూబాబాద్‌లో బహిరంగ సభ!
- అనంతరం బీఆర్ఎస్ పనులపై ఢిల్లీ పర్యటన





**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** వరుసగా రెండోసారి టిఆర్ఎస్ కార్యవర్గ భేటీ ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ భేటీలో ఏం చర్చిస్తారన్నదానిపై టిఆర్ఎస్ నేతలు పరస్పరం చర్చించు కుంటున్నారు. దసరారోజు ఓ మారు భేటీ అయిన కార్యవర్గంలో టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో మరోమారు భేటీ కావడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయ వ్యూహాలు ఏమై ఉంటాయన్న ఆలోచనలో పడ్డారు. 15న మధ్యాహ్నం రెండు గంటలకు టీఆర్ఎస్ ముఖ్య నేతలందరితో సమావేశంఅవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకోవడమే ఇందుకు కారణం. టీఆర్ఎస్ మిగతా... 2లో

## ఏకకాలంలో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభం

- నేడు రిమోట్ కంట్రోల్‌తో ప్రారంభించనున్న కెసిఆర్

**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నది. కేంద్రం సహకరించకపోయినా జిల్లాకో వైద్యకశాలను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన 8 మెడికల్ కాలేజీలను ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రగతి భవన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా ఒకేసారి 8 మెడికల్ కాలేజీల్లో విద్యాబోధన తరగతులను ప్రారంభించ నున్నారు. తద్వారా సంగారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, జగిత్యాల, వనపర్తి, కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, రామగుండంలో మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రానున్నాయి. ఎంబీబీఎస్ తొలి విద్యా సంవత్సరం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

## బిజెపి బలోపేతంపై నేతల ఫోకస్

**రానున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం**

**20 నుంచి మూడ్రోజులపాటు శిక్షణా తరగతులు**



**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** రానున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తోంది. సాధారణ ఎన్నికలకు మరో ఏడాది మాత్రమే సమయం ఉండడంతో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా బలోపేతం కావాలని కమలం పార్టీ నిర్ణయించింది. మునుగోడు అను భవంతో మరిన్ని జాగ్రత్తలు తీసుకుని ముందుకు వెళ్లనున్నారు. ఈ క్రమంలో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయబో తున్నారు. బూత్ కమిటీలు, స్థానిక నాయ కత్వం బలోపేతంపై మిగతా... 2లో



## పంజాబ్‌లో గన్ కల్చర్‌పై నిషేధం

- సిఎం మాన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న నేతలు

**చండీఘడ్,నవంబర్14(ప్రజామంటలు):** రోజురోజుకు పెరిగిపోతున్న గన్ కల్చర్‌పై, విద్వేషపూరిత ప్రసంగాలపై పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. అక్కడ గన్‌కల్చర్‌పై ప్రభుత్వం విధించిన నిషేధంపై పలువురు సానుకూల స్పందన వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వం.. పంజాబ్‌లో ఎంతో కాలంగా భాగమైపోయిన గన్ కల్చర్‌పై నిషేధం ప్రకటించింది. అంతేకాకుండా విద్వేష పూరిత ప్రసంగాలు చేసేవారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని.. బహిరంగంగా ఆయుధాలు చూపించడాన్ని, హింసను ప్రోత్సహించే పాటలు పాడడాన్ని చట్టవ్యతిరేక చర్యలుగా ప్రకటించింది. రానున్న మూడు నెలల లోపు గన్ లైసెన్స్‌లపై సమగ్ర స్థాయిలో సమీక్షించాలని కూడా నిర్ణయించింది. అంతేకాక అనర్హులకు లైసెన్స్‌కు జారీ చేసి ఉంటే వాటిని వెంటనే రద్దు చేయాలని ఉత్తర్వులను జారీ చేసింది. పంజాబ్ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయాని ప్రతిపక్షాల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో భగవాన్‌మాన్ నేతృత్వంలోని మిగతా... 2లో

## మొయినాబాద్ ఫాం హౌస్ కేసు

- నిందితుల బెయిల్ పిటిషన్ కొట్టేసిన ఎసిబి కోర్టు



**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ తరపు లాయర్ వాదనలతో ఏసీబీ కోర్టు ఏకీభవించింది. దర్యాప్తు సమయంలో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే కేసును, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న నందకుమార్ పై పోలీసులు పిటీ వారెంట్ కోరారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో బంజారాహిల్స్ పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే.. నందకుమార్ పై బంజారాహిల్స్ పీఎస్ లో 2 కేసులు నమోదయ్యాయి. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని పోలీసులు కోరారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో మిగతా... 2లో

## అవినీతిపై మాట్లాడుతున్నందుకే దాడులు..!

- టిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షర్మిల

**కరీంనగర్,నవంబర్14(ప్రజామంటలు):** తాను వైఎస్ బిడ్డనని, ఎవ్వరికీ భయపడే ప్రసక్తి లేదని తెలంగాణ వైసిపి పార్టీ నేత వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. తనపై ఎవరు దాడి చేసినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు వైఎస్ షర్మిల తీవ్ర హెచ్చరికలు చేశారు. వైఎస్సార్ విగ్రహాలు , ఫ్లెక్సీలను ధ్వంసం చేస్తే ఊరుకునేదిలేదన్నారు. సోమవారం ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఊపిరి ఉన్నంతవకు తెలంగాణ గడ్డను వదిలేదిలేదని ఆమె స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతి గురించి మాట్లాడుతున్నందుకే తనపై, తన పార్టీపై టీఆర్ఎస్ దాడులకు దిగుతోందని ఆరోపించారు. వైఎస్సార్ అభిమానులు, ఆయన పథకాల వల్ల లబ్దిపొందినవారు కోట్లలో ఉన్నారని, ఇలాంటి పనులు చేస్తే సహించరని, రాళ్లు, చెప్పులతో కొట్టే రోజు దగ్గరలో ఉందని హెచ్చరించారు. ఇలాంటివాటికి తాను అసలు భయపడనని అన్నారు. ఒక్కసారి దిగిన తర్వాత రాజశేఖర్ బిడ్డ వెనుకడుగువేసే ప్రసక్తేలేదని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతున్న ఏకైక వ్యక్తిని తానేనని షర్మిల స్పష్టం చేశారు.




## బలవంతపు మతమార్పిళ్లతో జాతీయ భద్రతకు ముప్పు

- పౌరుల మత స్వేచ్ఛకు విఘాతం
- ఇది చాలా తీవ్రమైన అంశం: సుప్రీంకోర్టు
- ఆపకుంటే విపరీతమైన పరిస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్య
- చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని కేంద్రానికి ఆదేశం
- కౌంటర్ దాఖలుకు 22వ తేదీ వరకు గడువు
- తదుపరి విచారణ 28కి వాయిదా




**న్యూఢిల్లీ, నవంబరు 14(ప్రజామంటలు):** బలవంతపు మతమార్పిళ్లు జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తాయని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇది పౌరుల మత స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశమని స్పష్టం చేసింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మోసపూరితంగా, ప్రలోభాలు, బెదిరింపులతో జరిగే మతమార్పిడులను ఆపకుంటే చాలా విపరీతమైన పరిస్థితి ఏర్పడుతుందని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ హిమా కోహ్లీతో కూడిన సుప్రీం ధర్మాసనం సోమవారం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయడం, అలాంటి మతమార్పిడులను అడ్డుకునేందుకు మిగతా... 2లో

## ప్రజానాడి




## గొర్రెల పంపిణీపై అభ్యంతరాలు

- కార్పోరేషన్‌కు లేఖ రాసిన పద్మనాభరెడ్డి

**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** గొర్రెల పంపిణీ పథకంపై నేషనల్ కోపఆరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపకం



స్కీమ్ పై తమకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని , అందుకోసం ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ఎండీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మ నాభరెడ్డి లేఖ రాశారు. ఆ స్కీమ్ మిగతా... 2లో



## పుస్తకాలతోనే విజ్ఞాన సముపార్జన

- పుస్తకపఠనంతోనే జిజ్ఞాస : ఎర్రబెల్లి

**జనగామ,నవంబర్14(ప్రజామంటలు):** పుస్తకాలతోనే జ్ఞానం పెరుగుతుందని, యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైనా నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతుందని, పుస్తక పఠనంలో ఉన్న తృప్తి సెర్చింగ్‌లో దొరకదన్నారు. సాంకేతిక ఎంత పెరిగినా.. ఎన్ని కంప్యూటర్లు వచ్చినా గ్రంథా లయ ప్రత్యేకత కాదనలేనిదన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో మిగతా... 2లో




## టెక్ సామ్రాజ్యాన్ని కలవరపరుస్తున్న ట్విట్టర్

- వరుస ఉద్యోగుల తొలగింపుపై ఆందోళన

**న్యూయార్క్,నవంబర్14(ప్రజామంటలు):** ఎలన్ మస్క్ ట్విట్టర్ ఉద్యోగులకు, టెక్ సామ్రాజ్యాలన్నింటికీ మరోసారి షాక్ ఇచ్చాడు. ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దాదాపు 4400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను జాబ్ నుంచి తొలగించాడు. విటర్ లో ఉద్యోగుల తొలగింపు పక్రియ ఇప్పటికీ కొనసాగుతోంది. ట్విటర్ కొనుగోలు చేసినప్పటి నుంచి ఎలన్ మాస్క్ ఉద్యోగులను తొలగిస్తూ వస్తున్నాడు. ప్రస్తుతం మరికొంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. ట్విట్టర్ లోని ఔట్ సోర్సింగ్ విభాగంలో భారీగా లే ఆఫ్ లు ప్రకటించారు. దాదాపు 5,500 మందికిపైగా ఉద్యోగుల్లో 4,400 మందిని ఉద్యోగాలనుంచి తొలగించినట్లు సమాచారం. వాళ్లలో ట్విటర్‌కు చెందిన కంటెంట్ మాడరేషన్, మిగతా... 2లో

### డిసెంబర్‌లో పార్లమెంట్ శీతకాల

# సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిఏటా నవంబర్ 20 తర్వాత శీతాకాల సమావేశాలు నిర్వహిస్తారు. 2017, 2018లో మాత్రం సమావేశాలు డిసెంబర్‌లో నిర్వహించారు. వచ్చే ఏడాది బడ్జెట్ సమావేశాలు కొత్త భవనంలోనే ఉంటాయని తెలుస్తోంది. పార్లమెంట్ సంబంధాలపై ఏర్పాటైన కేంద్ర మంత్రివర్గ కమిటీ సమావేశాల షెడ్యూల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సుమారుగా రూ.1200కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న పార్లమెంట్ కొత్త భవన ప్రారంభోత్సవంపై మోడీ సర్కార్ సమాలోచనలు చేస్తోంది. ఈనెలాఖరులో లేదా డిసెంబర్ మొదటి వారంలో కొత్త భవనం ప్రారంభోత్సవం ఉంటుందని పీఎంవో వర్గాలు తొలుత వెల్లడించాయి. కొత్త భవనానికి లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరి పి, అందులోనే డిసెంబర్ మొదటివారంలో సమావేశాలు జరపాలని మోడీ సర్కార్ భావించింది. అయితే నిర్మాణ పనులేవీ నిర్ణీత సమయానికి పూర్తి కాలేదు. అంతేగా క కొత్త భవనంలో పనిచేయడానికి ప్రభుత్వ అధికారులకు, ఇతర సిబ్బందికి శిక్షణ అవసరమని, దీనికి 15-20 రోజులు పడుతుందని అధికార వర్గాలు తెలిపాయి.దాదాపు 1500కు పైగా భారతీయ చట్టాలను సవరించడానికి మోడీ సర్కార్ సిద్ధమైంది. మరికొద్ది రోజుల్లో మొదలయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్ట సవరణల ప్రక్రియ చేపడతామని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.

## బిజెపి బలోపేతంపై నేతల ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ఆ పార్టీ ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలో బూత్ కమిటీల నియామకం పూర్తి చేయాలని జాతీయ నాయకత్వం ఆదేశించింది. అగ్రనేతల ఆదేశాలతో బూత్ కమిటీల నియామకంపై రాష్ట్ర బీజేపీ కసరత్తు ప్రారంభించనుంది.ఈ క్రమంలో శిక్షణా తరగతుల నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శిలతో ఆ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర బీజేపీ నేతలకు శిక్షణ తరగతులు, రాష్ట్రంలో మోడీ పర్యటన జరిగిన తీరు, తాజా రాజకీయ అంశాలపై చర్చించారు.అన్నోజిగూడ ఆర్వీకేలో రాష్ట్ర బీజేపీ నేతలకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు జరగనున్నాయి. ఈ నెల 20, 21, 22 తేదీల్లో జరగనున్న తరగతుల నేపథ్యంలో రాష్ట్ర బీజేపీ నేతలు బిజీబిజీగా గడపనున్నారు. శిక్షణ తరగతుల్లో రాష్ట్ర నేతలకు జాతీయ నేతలు శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో జాతీయ నేత సుమారు 40 నుండి 50 నిమిషాలు పాటు క్లాస్ లు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. శిక్షణ తరగతుల్లో కొత్త, పాత నేతలు పాల్గొననున్నట్లు సమాచారం. పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, లక్ష్యాలు, సంస్థాగత నిర్మాణం, రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతంపై శిక్షణ తరగతుల్లో జాతీయ నేతలు వివరించనున్నారు. శిక్షణా తరగతులకు బీజేపీ జాతీయ సంస్థాగత సహా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ లు సునీల్ బన్సల్, తరుణ్ చుగ్, సహా ఇన్ ఛార్జ్ అరవింద్ మీనన్, శిక్షణ ఇచ్చే జాతీయ నిపుణులు హాజరుకానున్నారు.

### పంజాబ్‌లో గన్ కల్చర్‌పై

# నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. తప్పని పరిస్థితుల్లో లైసెన్స్ ఇవ్వవలసి వస్తే జిల్లా కలెక్టర్ మాత్రమే దానిపై నిర్ణయం తీసుకునేలా ఉత్తర్వులను జారీ చేసింది. విచక్షణారాహిత్యంగా గన్ పేల్చడం, అనవసరంగా ఉపయోగించడం వంటివాటిని నేరంగా పరిగణించాలని ప్రకటించింది. అలాంటి నేరానికి పాల్పడితే వెంటనే కేసులు నమోదు చేయాలని, వారి లైసెన్స్‌ను రద్దు చేయలని నిర్ణయించింది. ఇంకా ఏదైనా సందర్భంలో ఇతర వర్గాలపై విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే, ప్రసంగించిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపింది. ఇటీవల కాలంలో.. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన సిద్ధూ మూసేవాలా హత్య కేసు మొదలు.. శివసేన నేత సుధీర్ సూరి, డేరా సచ్చా సౌదా అనుచరుడు పర్‌దీప్ సింగ్ హత్య వరకు పంజాబ్‌లో గన్ చప్పుళ్లు గట్టిగా వినిపించాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రతిపక్షాల నుంచి భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వానికి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఆప్ ప్రభుత్వం గన్ కల్చర్‌పై, హింసాత్మక ప్రసంగాల కట్టడికి నడుం బిగించింది. పంజాబ్ సింగర్స్ తమ పాటల ద్వారా గన్ కల్చర్, హింసను ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర సీఎం భగవంత్ సింగ్ ఇప్పటికే తీవ్రంగా ఖండించారు. హింసను ప్రోత్సహించే విధంగా ప్రవర్తించినవారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

## మొయినాబాద్ ఫాం హౌస్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఏ2గా ఉన్న నందకుమార్.. ఇప్పటికే చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. పోలీసులు వేసిన పీటీ వారెంట్‌కు నాంపల్లి కోర్టు అనుమతిస్తే.. నిందితుడు నందకుమార్‌ను అరెస్ట్ చేసి తిరిగి




కోర్టులో హాజరుపరుచనున్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో నిందితుల బెయిల్ పిటిషన్ నాంపల్లి ఏసీబీ కోర్టు తిరస్కరించింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసుల తరఫున న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు బెయిల్‌ను తిరస్కరించింది. దర్యాప్తు సందర్భంలో బెయిల్ ఇస్తే ఆటంకం ఎదురవుతుందన్న న్యాయవాది వాదనతో ఏకీభవించిన కోర్టు.. నిందితుల బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రస్తుతం నిందితులు రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజీలు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇదిలా ఉండగా.. నందకుమార్‌పై మరో రెండు కేసులు నమోదయ్యాయి. డెక్కన్ కిచెన్ యాజమాన్యంతో పాటు నందకుమార్ వద్ద స్థలం లీజుకు తీసున్న మరో వ్యక్తి ఫిర్యాదుతో పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. 2021 జూన్‌లో తమ ప్రాంగణాన్ని నందకుమార్ వ్యాపారానికి వాడుకోమ్మన్నాడని, తన సోదరులతో కలిసి 3వేల చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకున్నట్లు అయాజ్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరో వైపు నాంపల్లి కోర్టులో పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. ఈ కేసుల దర్యాప్తులో భాగంగా నందకుమార్ అరెస్టుకు పోలీసులు న్యాయస్థానం అనుమతి కోరుతూ పీటీ వారంట్ దాఖలు చేశారు.

నందకుమార్ ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. కోర్టు అనుమతి ఇస్తే నంద కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించనున్నారు.

### బలవంతపు మతమార్పిళ్లతో

# జాతీయ భద్రతకు ముప్పు



(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాల్సిన చర్యలపై కౌంటర్ దాఖలు చేయడం మంచిదని స్పష్టం చేసింది. అలాంటి మతమార్పిడులను అడ్డుకునేందుకు చేపట్టాల్సిన చర్యలను సూచించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను కోర్టు ఆదేశించింది. 'మీరు ఏం చర్యలను ప్రతిపాదిస్తారో మాకు చెప్పండి. మీరు రంగంలోకి దిగాల్సిందే' అని ధర్మాసనం పేర్కొంది. కాగా, రాజ్యాంగ సభలోనూ ఈ అంశంపై చర్చ జరిగిందని తుషార్ మెహతా సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. 'రెండు చట్టాలు ఉన్నాయి. ఒకటి ఒడిసా ప్రభుత్వం, రెండోది మధ్యప్రదేశ్ ప్రభుత్వం మతమార్పిళ్ల నియంత్రణకు చట్టాలు చేశాయి. ఆ అంశాలు ఇదే కోర్టు ముందుకు వచ్చాయి. చెల్లుబాటును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది' అని తుషార్ మెహతా చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బలవంతపు మతమార్పిళ్లు ప్రబలంగా ఉన్నాయన్నారు. చాలా సందర్భాలలో తాము నేరం చేస్తున్నామనే విషయం కూడా బాధితులకు తెలియడం లేదని, తమకు సాయం చేస్తున్నట్లు చెబుతున్నారని మెహతా తెలిపారు. కాగా, మతస్వేచ్ఛ ఉన్నప్పటికీ, బలవంతపు మతమార్పిడులకు స్వేచ్ఛ ఉండకూడదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కేంద్రం స్పందన దాఖలు చేయడానికి ఈనెల 22వ తేదీ వరకు గడువిచ్చింది. తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేసింది. బలవంతపు మతమార్పిడులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రంతోపాటు ఇతర ప్రతివాదులను సెప్టెంబరు 23నే సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇది దేశవ్యాప్త సమస్య అని, తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు.

#### మధ్యప్రదేశ్‌లో ముగ్గురు పిల్లలకు మతమార్పిడి

దమోహ్, నవంబరు 14: ముగ్గురు పిల్లలకు మతమార్పిడి చేసిన క్రైస్తవ సంస్థపై మధ్యప్రదేశ్‌లోని దమోహ్ జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ సాయంతో నడుపుతున్న ఓ క్రైస్తవ సంస్థలో ముగ్గురు పిల్లలకు మత మార్పిడి చేశారని, వారి పేర్లు కూడా మార్చేశారని ఎన్‌సీపీసీఆర్(పిల్లల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్) చైర్‌పర్సన్ ప్రియాంక్ కనూన్గో ట్వీట్ చేశారు. శనివారం ఆ సంస్థను తాను తనిఖీ చేయగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. మేనేజర్‌పై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఎన్‌సీపీసీఆర్ ఫిర్యాదు మేరకు సంస్థకు చెందిన 10 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెనివేర్ వెల్లడించారు.

# మళ్లీ గెలుపే లక్ష్యం!

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులంతా ఈ సమావేశానికి హాజరుకావాలని కేసీఆర్ ఆదేశించడంతో ఏం జరగనుందోన్న ఆసక్తి తెలంగాణ రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఈ సమావేశాన్ని ఇటు టీఆర్ఎస్ శ్రేణులతో పాటు, అటు ప్రతిపక్షాలు కూడా నిశితంగా గమనిస్తున్నాయి. రాజకీయంగా ఏదో కీలక నిర్ణయం తీసుకునే ఉద్దేశంతోనే కేసీఆర్ ఈ సమావేశం నిర్వహిస్తున్నారని మాత్రం స్పష్టమైంది. నిజానికి ఇటీవలి పరిణామాలే ప్రధాన ఎజెండాగా సమావేశం ఉంటుందని భావిస్తున్నారు. కేంద్రం తీరుతో ఆగ్రహంగా ఉన్న కెసిఆర్ ఐటి, ఇడి దాడులను కూడా తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఎమ్మెల్యేల కొనుగోళ్లు, మునుగోడు విజయం,ఐటి, ఇడి దాడులు, ప్రధాని మోడీ విమర్శలు కూడా నేటి సమావేశంలో కీలక చర్చకు దారితీయవచ్చని అనుకుంటున్నారు. అయితే కేసీఆర్ వ్యూహరచన తలలు పండిన రాజకీయ నేతలకు కూడా అంతుచిక్కని రీతిలో ఉంటుందని చాలా సందర్భాల్లో రుజువైంది. జాతీయ పార్టీగా బీఆర్ఎస్‌కు దాదాపుగా గుర్తింపు వచ్చిన నేపథ్యంలో టీఆర్ఎస్ ముఖ్యులందరితో సమావేశం నిర్వహించాలని తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సమావేశంలో కేసీఆర్ ప్రధానంగా చర్చించే అంశాలపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు విస్తృతంగా సాగుతున్నాయి. కేసీఆర్ మరోసారి ముందస్తుకు వెళ్లే ఉద్దేశంతోనే, అందుకు సంబంధించి టీఆర్ఎస్ నేతలకు దిశానిర్దేశం చేసే ఆలోచనతోనే ఈ సమావేశానికి పిలుపునిచ్చారనే చర్చ కూడా మీడియాలో జోరుగా సాగుతోంది. ముందస్తుకు వెళ్లడం వల్ల టీఆర్ఎస్ మరోసారి అలవోకగా అధికారాన్ని కైవసం చేసుకుంటుందని కేసీఆర్ భావిస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారు. అయితే ముందస్తుకు వెళ్లేది లేదని గతంలోనే కెసిఆర్ కుంబబద్దలు కొట్టారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉండగా ఇప్పుడే ఎన్నికలకు వెళ్లమని కూడా చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక ఫలితంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీఅని నిర్ణయానికొచ్చిన టీఆర్ఎస్ అధినేత అందుకు పార్టీ నేతలను సన్నద్ధం చేసే విషయం కూడా చర్చించే అవకాశాలు ఉన్నారు. తెలంగాణలో బీజేపీకి అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేకపోవడం, ప్రజల్లో కాంగ్రెస్‌కు ఎదురవుతున్న నిరాదరణ వంటి పరిణామాల కారణంగగా ఆయా నియోజక వర్గాల్లో పార్టీ బలోపేతం పైనా దిశానిర్దేశం చేయనున్నారు. ఇకపోతే హిమాచల్ ఎన్నికలు ముగిసాయి. గుజరాత్ ఎన్నికలు డిసెంబర్‌లో జరుగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ గెలవదన్న ప్రచారం ఉంది. అలాగే కర్నాటకలె జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుందన్న అంనాలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల ప్రభావం తెలంగాణపై ఏమేర ఉండనుందోనన్న దూరదృష్టితో కేసీఆర్ వ్యూహ రచన చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ గుజరాత్, కర్ణాటక ఎన్నికల్లోబిజెపి ఓడితే జాతీయరాజకీయాల్లో ఇక చురుకుగా పాల్గొనే అవకాశం కెసిఆర్‌కు



ఉంటుంది. అయితే ఈ రెండు ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీపై నేటికీ స్పష్టత లేదు. హిమాచల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎక్కడా పోటీ చేయలేదు. ఇటీవల టీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశం అయిన ప్రతీ సందర్భంలో జాతీయ రాజకీయాలపై కేసీఆర్ తరచూ చర్చిస్తున్నారు. అందుకే నేటి సమావేశం నిర్వహిస్తున్నారనే ప్రచారం జరుగుతూనే ఉంది.మునుగోడు గెలుపుతో జోష్‌లో ఉన్న అధినేత కెసిఆర్ జాతీయరాజకీయాలపై ఫుల్ ఫోకస్ పెడతారని టిఆర్ఎస శ్రేణులు చర్చించుకుం టున్నాయి. అయితే కెసిఆర్ మాత్రం మోడీకి వ్యతిరేకంగా రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టినట్లు తెలిసింది. అలాగే ప్రభుత్వ వ్యతిరేకతను వీలైనంత తగ్గించడానికి ఉన్న మార్గాలపై కేసీఆర్ ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. మునుగోడులో టీఆర్ఎస్ గెలిచినప్పటికీ బీజేపీ కూడా గట్టి పోటీ ఇచ్చింది. ప్రభుత్వ వ్యతిరేకత వచ్చే ఎన్నికలపై ప్రభావం చూపే స్థాయిలో ఉందని పసిగట్టిన కేసీఆర్ ఆ ప్రభావాన్ని వీలైనంత తగ్గించే దిశగా ఉన్న మార్గాలను అన్వేషించే పనిలో పడ్డారని చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించేందుకే సమావేశం నిర్వహించారని అంటున్నారు. మొత్తంగగా నేటి సమావేశంలో ఏం చర్చిస్తారన్నది నేడు తెలియనుంది.

## ఎలక్ట్రానిక్ పరికరాల మార్గదర్శకాల పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్ పరిరకాల్లో జీవితకాల సమాచారం ఉంటుందని, వాటిని భద్రపరచాల్సి వుంటుందని జస్టిస్ ఎస్‌కె. కౌల్, జస్టిస్ ఎం.ఎం.సుం దరేష్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం ప్రజల జీవితాల్లో అవి భాగస్వామ్యమయ్యాయని, ఈ సమస్యపై అంతర్జాతీయంగా తీసుకుంటున్న చర్యలతో పాటు ఇతర వివరాలను రికార్డ్‌లో ఉంచాలని కేంద్రాన్ని ఆదేశించింది.

అయితే అఫిడవిట్ దాఖలు చేసేందుకు ఆరువారాల సమయం ఇవ్వాల్సిందిగా అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు కోర్టుని కోరారు. ఈ పిటిషన్‌పై గత ఆగస్టులో కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కేసు విచారణల్లో భాగంగా దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకునే ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించాలంటూ కొందరు నిపుణులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొన్నేళ్ల పాటు తాము నిర్వహించిన విధులకు సంబంధించి అన్ని వివరాలు లాప్‌టాప్‌తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఉంటాయని, దర్యాప్తు సంస్థలు వాటిని సరిగా భద్రపరచకపోతే కోలుకోలేని నష్టాలకు దారితీస్తాయంటూ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ ప్రొఫెసర్ రామ్ రామస్వామి, సావిత్రిబాయి పూలే పూణె యూనివర్శిటీ ప్రొఫెసర్ సుజాతా పటేల్, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజస్ యూనివర్శిటీ ప్రొఫెసర్ మాధవ్ ప్రసాద్, జామియా మిలియా ఇస్లామియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ముకుల్ కేశవన్, సైద్ధాంతిక పర్యావరణ ఆర్థికవేత్త దీపక్ మల్ఘన్‌లు ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓ కేసులో నిందితుని ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకునే సమయంలో డిజిటల్ డాక్యుమెంట్ల హాష్ విలువను ఢిల్లీ పోలీస్ అధికారి సమర్పించలేదని, సాక్ష్యాల ప్రామాణికతను ధృవీకరించడం కోసం తర్వాత కోర్టుకు అందిస్తామని పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

### ఇడి అదుపులోకి అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్

**న్యూఢిల్లీ,నవంబర్14(ప్రజామంటలు):** ఢిల్లీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్‌ను ఇడి అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం అభిషేక్, విజయ్ సిబిఐ అదుపులో ఉన్నారు. కోర్టు ఉత్తర్వుల సమయంలో ఇద్దరిని ఇడి అదుపులోకి తీసుకుంది. బెయిల్ పిటిషన్‌పై ఇవాళ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే కేసులో శరత్ చంద్రారెడ్డి, బినోయ్‌బాబు ఇడి కస్టడీలో ఉన్నారు. శరత్, బినోయ్ సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. దర్యాప్తులో భాగంగా కస్టడీకి ఇవ్వాలని కోర్టులో ఇడి పిటిషన్ దాఖలు




చేసింది. పిటిషన్‌పై మధ్యాహ్నం ఇరువురి వాదనలను ప్రత్యేక కోర్టు విననుంది. దినేస్ అరోరా చెప్పిన వివరాల ప్రకారం సిబిఐ ప్రత్యేక కోర్టు వాంగ్మూలం నమోదు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో దినేస్ అరోరా అప్రూవర్‌గా మారారు. సిబిఐ ప్రత్యేక కోర్టు వాంగ్మూలమంతా వీడియో రికార్డు చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కమ్యూనికేషన్ ఇన్-చార్జి విజయ్ నాయర్ , వ్యాపారవేత్త అభిషేక్ బోయిన్‌పల్లికి ఢిల్లీ కోర్టు సోమవారంనాడు బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఇదే కోర్టు లిక్కర్ పాలసీలో మనీ లాండరింగ్ దర్యాప్తునకు సంబంధించి 5 రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి వీరిని పంపింది.

ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహాయకుడైన నాయర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం అరెస్టు చేసింది. ఈ కేసులో సీబీఐ కస్టడీకి వ్యతిరేకంగా ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణకు ముందే ఈయనను ఈడీ అదుపులోనికి తీసుకుంది. ఈ ఏడాది ప్రథ మార్థంలో నాయర్, బోయినపల్లిని సీబీఐ అరెస్టు చేయడంతో అప్పట్నించీ వారు జైలులో ఉన్నారు. లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో ఈ ఇద్దరి పాత్ర ఉందని ఈడీ అభియోగంగా ఉంది. మనీ లాండరింగ్ కోణం నుంచి వీరిపై ఈడీ విచారణ సాగిస్తోంది.

### గొర్రెల పంపిణీపై

# అభ్యంతరాలు

(మొదటి పేజీ తరువాయి)

వర్కౌట్ అవుతుందా స్కీంలో లోటు పాట్లు ఏమిటి అనేది పరిశీలించాలని జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ ను కోరారు.

మొదటి విడత గొర్రెల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుతో ఇప్పటికే రూ.4వేల కోట్లు తీసుకున్నారని.. ఇప్పుడు రెండో విడత కోసం మరో రూ.5వేల కోట్లు అప్పు చేసిందని తెలిపారు. మొత్తం అప్పు రూ.9వేల కోట్లు కాగా.. ఇది కాస్త 11శాతం వడ్డీతో కలిపి ఏడేళ్లకు 16 వేల కోట్లకు చేరుకుంటుందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వివరించింది. లబ్దిదారుల నుంచి 25శాతం, ఫెడరేషన్ ద్వారా 75శాతం డబ్బుతో గొర్రెలు కొనివ్వాలీ కానీ.. ప్రభుత్వ గొర్రెలకు బదులు అకౌంట్లలో డబ్బులు జమ చేసిందని ఔఅఆఅ దృష్టికి తీసుకెళ్లింది. మునుగోడు బైపోల్ సందర్భంగా గొల్ల కురుమల అకౌంట్లలో డబ్బులు వేసిందని.. 11శాతం వడ్డీతో అప్పు తీసుకుని గొర్రెలు కొనివ్వకుండా డబ్బు జమ చేయడమంటే ప్రజాధనాన్ని వృధా చేయడమే అని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభిప్రాయపడింది. 16 వేల కోట్ల రూపాయలతో చేపడుతున్న గొర్రెల పంపకం పథకానికి మిడ్ టర్మ్ అప్రైజల్ అవసరమని ఫోరం అభిప్రాయపడింది. ఏదైనా ఒక సంస్థతో దీనిపై అధ్యయనం చేయించాలని.. అప్పటి వరకు రెండో విడత రుణాన్ని ఆపేయాలని కోరింది. 16వేల

కోట్ల రూపాయలతో చేపడుతున్న ఈ గొర్రెల పంపకం పథకం అమలు తీరు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందంటూ.. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు ఫోరం కార్యదర్శి పద్మనాభరెడ్డి లేఖ రాశారు.

## పుస్తకాలతోనే విజ్ఞాన సముపార్జన

(మొదటి పేజీ తరువాయి)

గ్రంథాలయంలో జ్యోతిప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పుస్తకాలు చదివే తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, అహింస మార్గంలో రాష్ట్రాన్ని సాధించారన్నారు. పుస్తకాలతో చదివితే జ్ఞానం పెరుగుతుందని, యువత గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని, జిల్లా కేంద్రంలో కొత్తగా గ్రంథాలయం కట్టేందుకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా గ్రంథాలయాలను కాపాడుకుందామని, ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహి స్తుంటారన్నారు. కరోనాతో రెండేళ్లుగా ఉత్సవాలు నిర్వహించలేదని, వైరస్ తగ్గుముఖం పట్టడంతో ఈ ఏడాది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయాలు విజ్ఞాన భండాగారాలని, వాటిని దేవాలయాలకంటే పవిత్రంగా చూస్తారన్నారు. సీఎం కేసీఆర్‌కు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టమని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడు తున్నారన్నారు. కంప్యూటర్ యుగంలో పుస్తక పఠనంతో యువత మొగ్గు చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టెక్ సామ్రాజ్యాన్ని

## కలవరపరుస్తున్న ట్విట్టర్

(మొదటి పేజీ తరువాయి)

రియల్ ఎస్టేట్, మార్కెటింగ్, ఇంజినీరింగ్ విభాగాల్లోని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నట్టు తెలుస్తుంది. అయితే, తమకు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, శనివారం రోజు ఈ మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చి జాబ్ లో నుంచి తొలగించారని ఉద్యోగులు చెబుతున్నారు. వాళ్లలో చాలామందికి సిస్టమ్స్ లో లాగిన్ యాక్సెస్ కోల్పోయాకే ఉద్యోగాలు పోయినట్టు తెలిసింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కంపెనీ డైరెక్టర్లకు, మేనేజర్లకు కూడా తెలియదట.

## నేతాజీ జయంతిని సెలవుగా ప్రకటించాలి

### పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,నవంబర్14(ప్రజామంటలు):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిజాతీయ సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా ధర్మాసనం పిటిషన్‌ను విచారించేందుకు తిరస్కరించింది. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన విషయమని ఈ సందర్భంగా ధర్మాసనం పేర్కొంది. సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం÷-ర కోసం ఎంతో కష్టపడ్డారని, ఆయన సేవలను స్మరించుకునేందుకు ఇదో ఉత్తమ మార్గమని న్యాయవాది పేర్కొనగా.. సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మీరు పిల్ అధికార పరిధిని అపహాస్యం చేస్తున్నారు. కనీసం కోర్టు ఏం చేయగలదో ఆలోచించండి. ఇటీవలి కాలంలో ఇలాంటి పిటిషన్ల పరంపరను నేను చూస్తున్నాను. సుప్రీంకోర్టు ఏం చేస్తుంది. కోర్టు అధికార పరిధిని సీరియస్‌గా తీసుకోండి. మీరు కూడా న్యాయవాది' అని సీజేఐ పేర్కొన్నారు. అయితే, సుభాష్ చంద్రబోస్ జయంతి రోజైన జనవరి 23న జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని ఆదేశించాలని కోరుతూ న్యాయవాది కేకే రమేశ్ సుప్రీంకోర్టులో ఈ పిల్‌ను దాఖలు చేశారు.

## జిహెచ్ఎంసి ముందు బధిరుల ధర్నా

### ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు డిమాండ్

**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద డెఫ్ అండ్ డంబ్ ఫెడరేషన్ సభ్యులు ధర్నా చేపట్టారు. ఉద్యోగ కల్పనలో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఫర్ డెఫ్ సంస్థ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ




హించారు. 2016 చట్టం ప్రకారం 4 శాతం ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 5 శాతం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జాబ్ వెరిఫికేషన్ చేయకుండా తమను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో స్పష్టమైన ప్రకటన చేసి.. తమకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ప్రతి ఏడాది తమకు జీహెచ్ఎంసీ రూ.15 కోట్ల బ్జడెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. లక్ష బెడ్ రూమ్ లలో ఐదువేల డబుల్ బెడ్ రూమ్ లను తమకు కేటాయించాలని కోరారు. మంత్రి కేటీఆర్ చేస్తున్న ప్రకటనలు పేపర్లకే పరిమితమవుతున్నాయన్న సభ్యులు.. తమకు అమలు కావడం లేదని ఆరోపించారు. రిజర్వేషన్ ప్రకారం రావాల్సిన ఉద్యోగాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో తాము భాగమేనని, కానీ తమను చాలా చిన్న చూపు చూస్తున్నారని అన్నారు.

## జగిత్యాల జిల్లా మెపా సోషల్ మీడియా ఇంఛార్జిగా ఉరుమడ్ల గంగరాజం ముదిరాజ్ నియామకం

**మల్లాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా అధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మబ్బు సదయ్య ముదిరాజ్ ల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెపా(ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) సోషల్ మీడియా ఇంఛార్జి గా మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన ఉరుమడ్ల గంగరాజం ముదిరాజ్ ను నియామకం చేస్తున్నట్లు మెపా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసారు. దీనికి రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ ఆమోదం తెలిపారనీ రాష్ట్ర అధ్యక్షులు డా.కొత్త గట్టు శ్రీనివాస్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యాలయంలో కమిటీ చేతుల మీదుగా ఉరుమడ్ల గంగరాజం కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మబ్బు సదయ్య ముదిరాజ్, తిరుమలేష్, ఉపేందర్, ప్రవీణ్ ముదిరాజ్, రేగుల గంగా రాజం ముదిరాజ్ ఉరుమడ్ల భూమేశ్ ముదిరాజ్, ఉరుమడ్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఉరుమడ్ల శేఖర్ ముదిరాజ్, వెంకటరెడ్డి, రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రక్త దానం మహాదానం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** రక్తదానం మహా దానం అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల పట్టణ రామ కృష్ణ డిగ్రీ కళాశాల, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వారి అధ్వర్యంలో సోమవారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను రామ కృష్ణ పీజీ క్యాంపస్ లో సోమవారం ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ, కౌన్సిలర్ లు జంబర్తి రాజ్ కుమార్, చాంద్ పాషా, కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ రాజేందర్, క్యాంప్ కోదండ రామాలయ ఛైర్మెన్ నరేష్, వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సుధాకర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ అనిల్, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు యంఏ. అరిఫ్, సునీల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




### శిశు మందిర్ పూర్వ విద్యార్థుల

## అపూర్వ సమ్మేళనం

**జగిత్యాల నవంబర్ 14 ( ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1996-97 విద్యా సంవత్సరం కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు గత 25 సంవత్సరాల క్రింద తాము పదవ తరగతి చదువుకున్నప్పుడు ఉన్న బాల్య మిత్రులందరిని సామాజిక మాధ్యమాల ద్వారా కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి శ్రీకారం చుట్టారు. స్థానికంగా ఉండే పలువురు విద్యార్థులు బాల్య మిత్రులందరి ఫోన్ నెంబర్ లు సమీకరించి అందరు సంఘటితమై పాఠశాలలో గడిపిన బాల్యం నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో స్థిరపడిన వారంత తమ కుటుంబాల నేపథ్యాలను ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ప్రధానోపాధ్యాయులు సిరిసిల్ల రాజేంద్ర శర్మ ను "గురు వందనం" పేరిట సంప్రదాయ బద్ధంగా ఘనంగా సత్కరించి పాఠశాల తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, గేమ్స్ మొదలైన వాటితో పూర్వ విద్యార్థులంతా ఉల్లాసంగా గడిపారు.



## ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చట్ల సమ్మయ్య

**చిగురుమామిడి నవంబర్ 14 ( ప్రజామంటలు):** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో జరిగిన సమావేశంలో చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన చట్ల సమ్మయ్య ను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి తెలిపారు. ఎన్నిక పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తూ, వారు మాట్లాడుతూ.... నిరంతర విద్యార్థి సమస్యల పైన ప్రభుత్వ విద్యాసంస్థల తో పాటు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పైన ఉద్యమం చేస్తూ విద్య హక్కు చట్టం విద్యా పరిరక్షణ కొరకై మరింత పోరాటం చేస్తానని వారిపైన నమ్మకంతో మరింత బాధ్యతతో ఎన్నుకున్నందుకు సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీకి ఏఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీకి విప్లవ వందనాలు తెలియజేస్తూ రాష్ట్రకమిటీ సలహా సూచనలతో మరిన్ని ఉద్యమాలు చేస్తానని తెలియజేశారు.





చిల్డ్రన్ డే సందర్భంగా మల్లాపూర్ మండల చిట్టాపూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో వెయిట్ తక్కువ ఉన్న పిల్లలకు ఫీడింగ్ చేయడం జరిగింది. దీనిలో సూపర్వైజర్, సర్పంచ్ సాయికుమార్, అంగన్వాడి టీచర్స్, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రానికి మంజూరైన మెడికల్ కాలేజీ ప్రారంభం కానున్న సందర్భంగా నేడు మెడికల్ కాలేజీ నిసందర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... 2018 ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి ని మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని కోరగానే హామీ ఇచ్చి మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి రాష్ట్రం లో ఐదు మాత్రమే మెడికల్ కాలేజీలు ఉన్నాయని రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జిల్లా కు ఒక మెడికల్ కాలేజీ కేటాయింపు. నేడు 17 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు ద్వారా 330 నుండి 500 పడకల ఆసుపత్రి గా మారతాయని అన్నారు. అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ లు, టీచర్లు, వైద్యులు నియామకం జరిగిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ లు ఇక్కడ నియమించ బద్దారు. ప్రొఫెసర్ ల నియామకంలో వయసు సడలింపు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. జిల్లా నలు వైపుల నుండి ప్రజలు నాణ్యమైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి వస్తున్నారు. 140 కోట్లతో క్లాస్ రూం ల టెండర్లు పూర్తి అయ్యాయి. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామని అన్నారు. చుట్టూ నాలుగు వైపులా రహదారి కోసం 11 కోట్లు మంజూరు అయ్యాయని ఈ సందర్భం గా తెలిపారు. 150 మంది మెడికల్ కాలేజీ విద్యార్థుల్లో 128 మంది తెలంగాణ బిడ్డలే ఉంటారన్నారు. నేడు రాష్ట్రంలో 6370 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. నిధులు మంజూరు చేయని కేంద్ర ప్రభుత్వ ఎం.పి. ఇక్కడికి వచ్చి వసతులు చూడాలని కోరారు. ఏయిమ్స్ ఇప్పటికీ ప్రారంభమై 5 సం. రాలు గడుస్తున్న లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్ సౌకర్యాలు ఇప్పటికీ లేవని,రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. జగిత్యాల విద్యార్థిని సుష్మ కి ఇక్కడ సీటు రావడం పట్ల అభినందనలు తెలిపారు. సహకరించిన మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ లకు జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డేవిడ్ రాజ్, కౌన్సిలర్ లు జంబర్థి రాజ్ కుమార్, కూసరి అనిల్, పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్, విద్యార్థి విభాగం అధ్యక్షులు అరిఫ్, కార్మిక విభాగం పవన్, కృష్ణ రావు, అంజయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలలో ముఖం చెల్లని బిజేపి తెరాస ప్రభుత్వంపై విమర్శలా?

**మలక్ పేట నవంబర్ 12 (ప్రజా మంటలు):** మునుగోడులో ఓటమిపాలైన బిజేపి తన సిగ్గుమ్మాలినతనాన్ని కప్పిపుచ్చుకోవడానికే మళ్ళీ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభం పేర ప్రధాని మోదిని తెలంగాణ కు రప్పించి, ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తుందని తెరాస మనార్టీ సెల్ నాయకులు ఎండి గయాసొద్దీన్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ సాధనవైపు దూసుక పోతున్న తెరాస ప్రభుత్వాన్ని అస్తిరపరచాలనే ఆలోచనతో ఎన్నో కుయుక్తులు పన్నుతున్న బిజేపి నాయకత్వం, తెలంగాణ ప్రజల మధ్య చిచ్చుపెటలని చూస్తుంది. సంవత్సరం క్రితం ఉత్పత్తి ప్రారంభించిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరిని ఇప్పుడు ప్రారంభించడం అంటే రాబోయే ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని, మునుగోడులో పోయిన గౌరవాన్ని కాపాడుకోవాలనే తాపత్రయం ప్రధాని మోడిలో కనబడుతుందని మఃమ్మద్ గయాసొద్దీన్ అన్నారు. రాష్ట్రాన్నే సస్యశామలంగా చేసి, దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల పాటు అందరికీ విద్యుత్ ఊ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అనే విషయాన్ని జీర్ణించుకోలేక, ఇక్కడ మాట రాజకీయాలు నడవవాణి గ్రహించి కూడా, అన్నదమ్ముల వలె ఉంటున్న తెలంగాణ ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా తమ పార్టీ నాయకులను ఉసికొల్పుతున్న ప్రధాని నైజాం ఇక్కడి ప్రజలకు తెలుసని, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ బిజేపి ని నమ్మరాని గాయాసొద్దీన్ అన్నారు. ఎనిమిది రాష్ట్రాలలో ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాలను ధన మేదమ్తో, అధికారా మేదమ్తో పడగొట్టామని గర్వంగా చెప్పుకొనే బిజేపి నాయకులు తెలంగ్నాలో తమ పప్పులుదాకావని తెలిసి, ఏదోలాగా కెసిఆర్ కుటుంభాన్ని అప్రతిష్టపాలు చేయడానికి, తెరాస నాయకులను అవినీతిపరులుగా నిరూపించడానికి ఈడీ, సిబిఐ, ఐటీ లాంటి కేంద్ర సంస్థలను వాడుకొంటుందని, ఐనా బిజేపి కి తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని అన్నారు.



## సర్పంచుల సమస్యలపై స్పందించని మంత్రులు, ఎమ్మెల్యేలు

- నిధుల్లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన
- ప్రజావాణిలో కలెక్టర్ కు సర్పంచ్ ల వినతిపత్రం

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** గ్రామాలల్లో 24 గంటలు ప్రజాసేవలో నిమగ్నమైన సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం శోచనియమని సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డి, జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ చైర్మన్ తాటిపర్తి శోభారాణి, సర్పంచులు ఈరెల్లి శంకర్, లచ్చానాయక్ లు విమర్శించారు. గ్రామ పంచాయితీలకు ప్రభుత్వాలు నిధుల విడుదలలో జాప్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని నిధులువెంటనే విడుదల చేయాలని జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు, పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డి, సర్పంచులు ఈరెల్లి శంకర్, లచ్చానాయక్ లు జిల్లా కలెక్టర్ రవి ని కోరారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో సర్పంచులు కలెక్టర్ గుగులోతు రవికి వినతిపత్రం అందజేశారు. సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి, సర్పంచ్ ల ఆత్మహత్యలు తదితర సమస్యల గురించి వివరించారు. గ్రామాల్లో అప్పు చేసి సర్పంచులు అభివృద్ధి పనులు చేస్తే నెలలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో మనస్తాపానికి గురై కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరుగకుండా నిధులు విడుదలచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని సర్పంచులు హెచ్చరించారు. ఇటీవలే జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ సర్పంచ్ సంతోష్ ఆత్మహత్య చేసుకున్నాడని దాంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని అలాగే తెలంగాణలో చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఏక్స్ గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.




తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నెల నెల నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండడం వల్ల సిబ్బందికి జీతాలకు, ట్రాక్టర్ కిస్తులు, ఇతర అవసరాలకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విధిలేని పరిస్థితుల్లో సర్పంచులు స్వంతంగా ఖర్చులు పెడుతున్నారని, ఇందుకేనా మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం మార్చి నెలలో నూతన బ్యాంకు ఖాతాలు తీయాలని చెప్పగా తీసి 8 నెలలు గడుస్తున్నా ఇప్పటికి నిధులు జమచేయలేదని , వెంటనే కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని కోరారు. సర్పంచ్ ల ఆత్మహత్యలను ఆపాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే జిల్లాలోని 380 మంది సర్పంచులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## యువ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

- కల్నల్ మాచర్ల బిక్షపతి

**జనగామ నవంబర్ 14 (ప్రజామంటలు):** యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కల్నల్ మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం పట్టణ కేంద్రంలోని ఆదిత్య హాస్పిటల్ లో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో యువ సమ్మేళనం గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ.... ఈ నెల 29న జనగామా పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్ లో వైభవంగా యువ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. నిజాం విముక్త పోరాట చరిత్రని యువతకు చేరవేయడం, తద్వారా యువకుల్లో ప్రేరణ, దేశభక్తి, అంకితభావం, ఉద్యమస్ఫూర్తి, అమరుల చరిత్ర వ్యాప్తి చేయడం. ఉద్యమంలో యువత పాత్ర, త్యాగాలు స్మరించుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ.... ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువతీ, యువకులు భారీ సంఖ్యలతో స్వచ్ఛందంగా కదలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి జనగామ కీర్తిని చాటి చెప్పాలని అన్నారు. సర్దార్ సర్వాయ్ పాపన్న, చాకలి ఐలమ్మ, నల్లా నర్సింహ్ములు, దొడ్డి కొమురయ్య వంటి ఉద్యమ మహానేతలు పుట్టిన నేలపై ఇటువంటి కార్యక్రమాలు జరగటం మనందరికీ గర్వకారణం అన్నారు. కోశాధికారి కృష్ణ జీవన్



బజాజ్ పాల్గొని మాట్లాడుతూ.... యువతలో చైతన్యాన్ని నింపేందుకు చరిత్ర, సాహిత్య, సామాజిక అంశాలతో కార్యక్రమ రూపకల్పన చేసినట్లు తెలిపారు. కుల, మత, జాతి, వర్గ, పార్టీ, ప్రాంతాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీ. మల్లికార్జున్, చిక్కుడు నగేష్, రాఖేష్, పవన్ తదితర ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల ఆలయానికి విరాళం అందించిన భవాని మోటార్స్ అధినేత

**కొడిమ్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నకు టివిఎస్ భవాని మోటార్స్ జగిత్యాల అధినేత



ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్యపు భూమయ్య-శ్యామల కుమారుడు, కోడలు రాజు - వాణిల సంతానం శ్రీహిత్, శ్రీవల్లి మరియు అనంతమ్మల కుటుంబం శాశ్వత చందాదారులుగా రూ. 25,116 విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన దాతల కుటుంబానికి అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి మంగళ శాసనములు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. దాతలకు నిర్మాణ కమిటీ తరఫున గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

## బోయల దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** పట్టణములోని తహసిల్ చౌరస్తా లో జగిత్యాల జిల్లా వాల్మీకి బోయల ఆధ్వర్యంలో వాల్మీకి బోయలకు ఎస్టి హెూదా పునరుద్దరణ కు రిలే నిరాహారదీక్షల




కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి,సంఘీ భావం తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో రాజకీయ పార్టీలు వాల్మీకి బోయలను రాజకీయంగా ఓటు బ్యాంకు గా వాడుకున్నారు అని అన్నారు. బోయల రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి చెల్లప్ప కమిషన్ వేశారని గుర్తుచేశారు. న్యాయశాఖ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి ఆధ్వర్యంలో దీనిపై బోయల రిజర్వేషన్ పై చర్చించడం జరిగిందని గుర్తు చెసారు. కోర్టులో కేసు ద్వారా రిజర్వేషన్ ఆపకుండా రాజ్యాంగ బద్దంగా బోయలకు రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ తీర్మానం ద్వారా పార్లమెంట్ కి పంపడం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారా నే బోయలకు గుర్తింపు అన్నారు. బోయలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని వారి స్థితిగతులు తెలుసు అని అన్నారు. వాల్మీకి బోయల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రామ్ చందర్ రావు, కౌన్సిలర్ కూసరి అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కిడ్జి పాఠశాల బాల దినోత్సవ వేడుకల్లో

## పాల్గొన్న బల్దియా చైర్పర్సన్

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** పట్టణంలో కిడ్జీ పాఠశాల వారి ఆధ్వర్యంలో పట్టణంలో ని వాసవి గార్డెన్ యందు నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల



మునిసిపల్ ఛైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్. ఛైర్పర్సన్ మాట్లాడుతూ.... బాలల దినోత్సవం రోజు బాలలు స్వయంగా ఉపాధ్యాయులు పడుతున్న కష్టాన్ని గూర్చి తెలుసుకునే రోజు అని ఈ ఒక్క రోజు వారు అధ్యాపకులుగా పని చేసి నిజ జీవితంలో అధ్యాపకులు పడే కష్టాన్ని అర్థం చేసుకోవడమే కాదు నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అని తెలుపుతూ ప్రతి విద్యార్థి తమకు అంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పచుకోని ఆ లక్ష్యం దిశగా కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోని తల్లిదండ్రులకు అధ్యాపకులకు సమాజనికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమాకాంత్, డాక్టర్ శ్రావణి ఎంఆర్, డాక్టర్ రాచకొండ ప్రణీత్ ఎండిఎస్, డాక్టర్ మృదుల రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ ఈ టెక్నోలో

## బాలల దినోత్సవం

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** బాలల దినోత్సవాన్ని సోమవారం జగిత్యాల్లోని నారాయణ ఈ టెక్నోలో ఘనంగా నిర్వహించారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గట్ల ప్రకాష్




మాట్లాడుతూ.... నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని అన్నారు. నేటి విద్యార్థి దశ దేశానికి దిక్సూచి అని అందుకే బాలల హక్కుల సాధనకై కృషి చేస్తున్నామన్నారు. పిల్లలు భోధిస్తూ ఉండగా ఉపాధ్యాయులు బాలల దినోత్సవానికి నిదర్శనం అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలు నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. సత్యం రావు, అకాడమిక్ డీన్ మనోజ్, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ రాకతో ఒరిగిందేమిటి?

మోడీ పర్యటన తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా ప్రభావం చూపకపోగా అనేక అనుమానాలను లేవనెత్తింది. విభజన సమస్యలపై ఒక్క మాటా మాట్లాడలేదు. ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్నఅనేకానేక సమస్యలపై చూచాయగా కూడా ప్రస్తావించలేదు. అలాగే విశాఖ ఉక్కు అమ్మకంపై పెదవి విప్పలేదు. కానీ సింగరేణిని మాత్రం ప్రైవేట్‌పరం చేసే ఉద్దేశ్యం లేదని మాత్రం ప్రకటించారు. నిజానికి తన చేతుల్లో ఉంటే ప్రైవేటీక రించే వారేమో. దీని గురించి మాట్లాడిన మోడీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ గురించి మాత్రం ఒక్క మాటా మాట్లాడ లేదు. ఇక్కడ వందల రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఆందోళనలను పట్టించు కోవడం లేదు. ఇక్కడ ఆందోళనలను అణచివేయడం తప్ప మరో విషయం కానరావడం లేదు. పోలవరం, రైల్వేజోన్, ప్రత్యేకహోదా, రాజధాని తదితర అంశాలపై ఎక్కడా ప్రస్తావించలేదు. మొత్తంగా మోడీ పర్యటనతో తెలుగు రాష్ట్రాలకు ఒరిగిందేమీ లేదు. శూన్యహస్తాలు..శుష్కప్రియాలు అన్నచందంగా మారింది. నిజానికి తెలంగాణ అభివృద్ధి పై కూడా ఎక్కడా మాట్లాడలేదు సరికాదా కెసిఆర్ అవినీతిపై మాత్రం పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎపి జిఎం జగన్ కూడా ప్రధానిని దేబురించారు. నిజానికి వైజాగ్ సభలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయం మాట్లాడలేదు. ఇక్కడ సభకోసం వైసిపి బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసింది. జనసమీకరణ భారం కూడా మోసింది. అయితే ఎక్కడా ఎపికి సంబంధించిన సమస్యలు ప్రస్తావించకుండా దాటవేశారు. ఎపిని అభివృద్దిలో భాగ స్వామ్యం చేశామని మాత్రం చెప్పి వదిలేశారు. బిజెపి ప్రభుత్వ ఘనతలు చాటుకోవడం తో సరిపెట్టారు. అదే తెలంగాణకు వచ్చేసరికి ...అడుగు పెట్టినప్పటి నుంచి ఆఖరి వరకూ రాష్ట్ర ప్రభుత్వం పైనా ముఖ్య మంత్రి కెసిఆర్‌పైనా విమర్శల దాడులను ఎక్కుపెట్టారు. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీ కరణకు వ్యతి రేకంగా పోరాడుతున్న ఉద్యోగ, కార్మికుల అరెస్టుల మధ్య వేదికపై ముఖ్యమంత్రి జగన్ చేసిన విజ్ఞప్తి పై స్పందించలేదు. తెలంగాణలో సింగరేణి గనుల ప్రైవేటీకరణపై దుష్ప్రచారం జరుగుతు న్నదంటూ హడావుడి చేశారు. మొత్తంపైన చూస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో పరస్పర విరుద్ధంగా ప్రధాని మోడీ ప్రసంగాలు సాగాయి. మొత్తంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి ప్రయోజనాలు, రాజకీయ ఎత్తుగడలు, బిజెపి ప్రభుత్వ గొప్పలు చెప్పుకోవడం మినహా ఒరిగిందేమీ లేదు. మూడు రాజధానుల పేరిట సాగుతున్న ప్రహసనంపైనా ఎక్కడా ప్రస్తావించలేదు. అమరావతి ఆందోళనలను కూడా పట్టించుకోలేదు. తాము గతంలో ఇచ్చిన విజ్ఞప్తులు నెరవేర్చాలని కోరుతూ విశాఖ ఉక్కు, పోలవరం, ప్రత్యేక హోదా వంటివి సిఎం జగన్ ప్రస్తావించినా ప్రయోజనం లేకుండా పోయింది. జగన్ కూడా మోడీని మంచి చేసుకునే ప్రయత్నం చేశారు. రాజకీయాలు తమకు అవసరం లేదంటూ మోడీతో ప్రత్యేక అనుబంధం నొక్కిచెప్పి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. మోడీ మాత్రం ఆయన కోరిన వాటిపై పెదవి విపపలేదు. దేశాన్ని తామెంత గొప్పగా పాలిస్తున్నామో, తెలుగువారెంత గొప్పవారో పొగిడి మురిపించేందుకు ప్రయత్నించారు.



విశాఖ పట్టణం గొప్పలు చెప్పారు. విశాఖను చూస్తే వెంకయ్య నాయుడు, హరిబాబు గుర్తుకు వస్తారని తమ పార్టీ నేతలనే ప్రస్తావించి మరింత ప్రేమను చాటుకునే ప్రయత్నం చేశారు. అమరావతి రాజధానిగా వుండాలనేది తమ విధానమని రాష్ట్రంలో బిజెపి నేతలతో చెప్పిస్తూ వచ్చిన మోడీ..ఇక్కడ మాత్రం నోరు మెదపలేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేదన్న విషయం తెలిసిపోయింది. ఇవన్నీ బిజెపి ద్వంద్వ రాజకీయాలను, కపట నీతిని తెలియచేస్తున్నాయి. తప్పిదాలపై, శాంతి భద్రతల వైఫల్యంపై కేంద్రం జోక్యం చేసుకోవాలన్న వినతులపైనా కూడా మోడీ స్పందించలేదు. ఇక ఎపిలో పెద్దగా రాజకీయ ప్రయోజనాలు ఆశించడం కూడా వృథా అన్న భావనలో మోడీ ఉన్నట్లుగా ఉంది. తెలంగాణలో కొంచెం అయినా రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయన్న ఆశ ఉంది. అందుకే ఇక్కడ రాజకీయంగా ఎదగాలన్న భావనలో కార్యక్రమాలు చేస్తున్నారు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు గుప్పిస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి గురించి మాట్లాడుతున్న వారు సమస్యలపై మాట్లాడడం లేదు. అలాగని కెసిఆర్ అవినీతపై లెక్కలు తేల్చడం లేదు. ఆయనకు దీటైన, బలమైన నాయకుడిని నిలిపే ప్రయత్నాలు వీలు పడడడం లేదు. తెలంగాణ రాజకీయాలలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిజెపి నుంచి ఎదుర్కొనే నేత లేడనే చెప్పాలి. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయగలిగామని, కేసీఆర్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్న అభిప్రాయం ప్రజల్లో కల్పించామని అధిష్ఠానం మోడీ కూడా భావిస్తున్నారు. దుబ్బాక, హుజూరాబాద్ తరహాలో మునుగోడు లోనూ గెలుస్తామని భావించి దెబ్బతిన్నారు. నిజానికి రెండు రాష్ట్రాల్లోనూ అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాలు అంటూ ఊదరగొట్టడమే తప్ప రాష్ట్రాలకు ఒనగూరిన ప్రయోజనం సున్నా. రామగుండం కర్మాగారం కూడా ఏదాది కిందనుంచి పనిచేస్తూ బాగా లాభాలు ఆర్జించిన విషయం రాష్ట్ర ప్రభుత్వం లెక్కలతో సహా విడుదల చేసింది. ఇప్పుడు మళ్లీ దానిని ప్రారంభించిన సందర్భంగా... ఆధునీకరణ గురించి మాట్లాడారు. అదే విశాఖ ఆధునీకరణ గురించి మాట్లాడలేదు. పసుపుబోర్డు గురించి మాట్లాడలేదు. చేనేత పరిశ్రమలపైనా మాట్లాడ లేదు. ఇవన్నీ వదిలి తూతూ మంత్రం జపించి పోవడం ద్వారా తానేదో ఘనకార్యం సాధించినట్టు భావిస్తే అది ప్రజలను వంచించడం తప్ప మరోటి కాదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## అప్పుడు, ఇప్పుడు - అతనే

చింటూ మరియు చిన్ని చాలా రోజుల నుండి ప్రేమ లో ఉన్నారు. ఇంట్లో వాళ్ల పరిమితులు, అర్థం లేని కట్టుబాట్ల వల్ల ఈ మధ్య కాలంలో వాళ్ళు కలుసుకోవడం లేదు. దాదాపుగా ఆరు నెలలు దాటింది. రోజూ కాసేపు వీడియో కాల్స్, చాటింగ్, ఇన్స్టా రీల్స్ షేర్ చేసుకోవడం, స్నాప్ చాట్ స్ట్రీక్స్ తో సమయం గడిపే వారు. కలుసుకుందామని అనుకున్నా కూడా ఇంట్లో వాళ్ళకి తెలిస్తే మళ్ళీ సమస్య అవుతుందని మనసు లోనే కుమిలిపోసాగారు.

కొన్ని నెలలు గడిచిపోయాయి ఒకరోజు పొద్దున్నే చింటు వీడియో కాల్ చేసి తనకి ఒంట్లో బాలేదు చాలా జ్వరం గా ఉంది అని చెప్పాడు. ఆ మాటతో చిన్నికి నోట మాట రాలేదు. రోజంతా ఏడుస్తూనే ఉంది. ఎలాగైనా చింటుని కలవాలని నిర్ణయిచుకుంది. ఏది ఏమైనా కానీ, ఇక చింటు తోనే తన జీవితం అని మనసులో గట్టిగా అనుకుంది. చింటు దగ్గరకి చేరడానికి నాలుగు గంటల ప్రయాణం. దానికోసం తన ఇంటి పక్కనే ఉన్న బన్నీ సహాయం అడిగింది.చిన్నప్పటి నుండి బన్నీ మరియు చింటు చాలా మంచి స్నేహితులు కావడం తో చిన్ని అడగగానే ఒప్పుకున్నాడు బన్నీ. ఇక రాత్రి అందరూ పడుకున్న తర్వాత రాత్రి 1 గంటలకి బన్నీ కారు లో వెళ్లాలని అనుకున్నారు. చాలా నెలల తరువాత తన ప్రేమికుడిని చూస్తున్నాననే సంతోషం తో చింటు కి ఇష్టమైన జిలేబి ని తానే తయారు చేసింది.మళ్ళీ ఈ జన్మ లో ఈ ఇంటికి రాకూడదు అని తనకి ఇంట్లో ఇష్టమైన వస్తువులు, బట్టలు మరియు ఫ్యామిలీ ఫోటో సర్దుకుంది.

అనుకున్న సమయానికే అందరూ నిద్రలోకి జారుకున్నారు. ఇక చిన్ని , బంటీ లు బయలుదేరారు. రోడ్ అంతా నిశబ్ధంగా ఉంది. చిన్ని మనసు లో మాత్రం ఎపుడెపుడు చింటు నీ చూద్దామా అని తన మనసు తహతహాడిపోతోంది.కారు కంటే వేగంగా తన మనసు పరిగెడుతుంది. ఉదయం 5-30 గంటలకి చింటు ఇంటికి చేరుకున్నారు. చింటు ఇల్లు అంతా నిశబ్దం గా ఉంది. వాళ్ళింట్లో వాళ్లందరు వేరే ఊరికి వెళ్లి నాలుగు రోజులు అయింది. చింటు ఇంటి ముందే మంచం లో పడుకుని ఉన్నాడు. చిన్ని ఎంత తట్టి లేపిన లేవడం లేదు. అప్పటికే హార్ట్ ఎటాక్ తో అతని గుండె ఆగిపోయింది. చిన్ని వెక్కి వెక్కి ఏడ్చి తను కూడా ఊపిరి వదిలింది.

ఇదంతా చూస్తున్న బన్నీ కి ఏమి చేయాలో అర్థం కావట్లేదు. కంట్లో నుండి ఉబికి వస్తున్న కన్నీళ్ళను ఆపుకుంటూ, యాభై సంవత్సరాల క్రితం ప్రేమించుకున్న చింటు,చిన్ని లకు పెళ్లి చేయడానికి ఇలానే తన బైక్ పై తీసుకెళ్ళాడు. ఇప్పుడు ఆదే విధంగా వీరి చివరి ప్రయాణం లో కూడా ఇలా అనుకోకుండా భాగం అయ్యాడు. పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్న చింటు, చిన్ని చాలా అన్యోన్యంగా జీవించారు కానీ వారి ఇద్దరి కొడుకుల మధ్య ఆస్తి తగాదాలు, గొడవల కారణంగా వారు ఆస్తి తో పాటు తల్లి ,తండ్రులను కూడా పంచుకున్నారు.చింటూ, చిన్ని లు కలుసుకునే అవకాశం కొడుకులు ఎప్పుడూ కల్పించలేదు.ఎలాగైనా ఈరోజు చూడాలని చిన్ని వస్తే,చింటూ అందనంత దూరం వెళ్ళిపోయాడు.

పెద్దలను ఎదిరించి చేసుకున్న వీరి పెళ్లి గెలిచింది కానీ కని పెంచిన పిల్లల కారణంగా వీరి ప్రేమ ఓడిపోయింది.

-గౌరాయపల్లి ప్రణయ్ కుమార్.
రాజగోపాలపేట, సిద్దిపేట జిల్లా, 9949177854




## మా ఊరు..మా ప్రజలు

పడమటి కొండలు ఓ చిన్న కుగ్రామం.విసిరేసినట్లుగా ఉంటుంది. అనేక సమస్యలు ఆ గ్రామం లో ఉన్నాయి.ఎంతమంది వచ్చి ఎన్ని విన్నపాలు చేసిన ఏమి ప్రయోజనం కలుగలేదు. చివరకు

ప్రజలు అందరూ సమావేశం అయి మనమందరం కలసి కట్టుగా ఉండాలి. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒకరి కొకరం ఆదుకుందాం. పని పాటలలో కూడా అంతే.ఒకరి వ్యవసా యపు పని అయిన తరువాత మరొకరి పని చేసుకుందాం అని తీర్మానించుకున్నారు. అలా పడమటి కొండలు గ్రామం గుర్తింపు పొందింది.

ఒక రోజు ఆ గ్రామానికి టౌన్ నుంచి ఓ రాజకీయ నాయకుడు వచ్చాడు.అతన్ని చూడగానే అందరూ నమస్కరించారు.

అతను నవ్వుతూ " మీ సమస్యలు ఏవైనా ఉన్నాయా "! అని అడిగాడు.అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. " చెప్పండి "

అన్నాడు. దానికి ఓ పెద్దాయన " ప్రతి సారి ఎన్నికల ముందు మీరు వచ్చారు, అడిగారు, మేము చెప్పాము. కాని ఒక్కటి చేయలేదు. ఎప్పుడో వచ్చారు ,మళ్ళీ ఇప్పుడు ఎన్నికలు కాబట్టి వచ్చారు .మా సమస్యలు మేమే తీర్చుకున్నాం.మా ప్రజల సమిష్టి కృషితో రోడ్డు వేసుకున్నాం, మంచి నీళ్ళ ట్యాంక్ నిర్మించుకున్నాం, ఓ వైద్యశాల నిర్మించుకుంటున్నాం, రేపు సంవత్సరం ఓ పాఠశాల కూడా మా ఊరు ,మా ప్రజల కష్టం తోనే చేసుకుంటాం.మీ సహాయం ఏమి వద్దు. అసలు మా ఊరికే మీరు రావద్దు.ఏ పార్టీ మాకు అవసరం లేదు.ఇక్కడ రాజకీయాలు లేవు.అంతా అభివృద్దే.అది మా ప్రజలతోనే. ఇక మీరు వెళ్ళవచ్చు " అన్నాడు నమస్కరించి. ఆ రాజకీయ నాయకుడికి జ్ఞానోదయం అయి మారు మాట్లాడక వెళ్ళాడు.

- కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి, 93915 23027

# నిశ్శబ్దహంతకి పట్ల అప్రమత్తంగా అనివార్యం

## నవంబర్ 14... మధుమేహ దినం

చక్కెర వ్యాధి... ఈ వ్యాధికి పేరులోనే చక్కెర... దాని ఫలితమంతా ఎంతో చేదు. ఆ వ్యాధి వస్తే చక్కెరకు ఇక దాదాపుగా దూరమైపోయినట్లే. షుగర్ వ్యాధిని ఆధునిక యుగపు మహమ్మారిగా భావించవచ్చు. అత్యంత వేగంగా పరుగెడుతున్న కాలంతో పాటే అనివార్యంగా జీవనశైలిలో చోటుచేసుకుంటున్న మార్పులే షుగర్ వ్యాధికి అసలు కారణం. మౌలికంగా ఇది జీవన శైలి సమస్య.

వేదకాలంలో మధుమేహ ప్రస్తావన ఉంది. ఆ కాలంలో మధుమేహాన్ని 'అశ్రవ' అనే పేరుతో గుర్తించారు.ఈ వ్యాధి ఎలా వస్తుంది వ్యాధి లక్షణాలు ఏమిటి అని చరక సంహిత, శుశ్రవ సంహిత, నాగభట్ట గ్రంథాలలో వివరించారు. క్రీస్తు శకానికి వెయ్యి సంవత్సరాల కిందటనే ఈ వ్యాధి వర్ణన ఉండడం విశేషం. యజ్ఞ సమయాలలో దేవతలకు సమర్పించే హవిస్సును భుజించడం వలన ఈవ్యాధి వచ్చినట్లు పేర్కొన్నారు. దక్ష ప్రజాపతి చేసిన యజ్ఞంలో హవిస్సు భుజించడం వలన ఈ వ్యాధి వచ్చినట్లు ప్రస్తావన ఉంది. క్రీస్తు శకం ఆరవ శతాబ్దంలో అష్టాంగ హృదయ అనే గ్రంథంలో మధుమేహం అనే పదం వాడబడింది. తేనెను మధువు అని అంటారు కనుక ఈ వ్యాధిగ్రస్థుల మూత్రం తేనెరంగు ఉంటుందని దీనికి ఈ పేరు వచ్చిందని భావన. 1400 సంవత్సరాల క్రితమే ఈ వ్యాధిని పత్యం, ఔషధం, వ్యాయామంతో క్రమపరచవచ్చని పేర్కొన్నారు. దాదాపు ఇప్పటికీ అనుసరిస్తున్న విధానం అదే కావడం గమనార్హం.

అంత ర్జాతీయ మధు మేహ సమాఖ్య, ప్రపంచ ఆరోగ్య సంస్థలు 1991 నుండి ప్రతి సంవత్సరం నవంబరు 14వ తేదిని మధుమేహ దినంగా పాటిస్తున్నాయి. 1922లో ఇన్సులిన్ హార్మోన్‌ను కనుగొన్న ఫ్రెడరిక్ బేంటింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న మధుమేహ దినంగా పాటిస్తున్నారు. 2006 డిసెంబర్ 20న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లి ఆమోదించిన తీర్మానం ప్రకారం మధుమేహ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న, ఆందోళనకర దీర్ఘకాలిక వ్యాధి కాబట్టి 2007నుండి మధుమేహ దినాన్ని ప్రజల్లో అవగాహం , చైతన్యం పెంచే కార్యక్రమాలతో సభ్యదేశాలన్ని అధికారికంగా జరపాలని ఐక్యరాజ్యసమితి పేర్కొన్నది. డయాబెటీస్ ఎలా వస్తుంది , దానివలం వచ్చే ముప్పు ఏమిటి , రాకుండా ఏమి చేయాలి , వచ్చాక ఎలాంటి జాగ్రత్తలు తీలుకోవాలి అనే అంశాలను ప్రచారము చేసే ప్రయత్నమే ఈ డయాబెటిక్ డే ముఖ్య ఉద్దేశము.

ప్రపంచ మధుమేహ రాజధానిగా భారత్ మారిపోయింది. మధుమేహ సమస్య భారత్‌లో అత్యధికంగా ఉంది. ప్రస్తుతం ప్రపంచంలో 15 కోట్ల మంది, దేశంలో 4 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు అంచనా. 2025 నాటికి భారత దేశంలో ఈ వ్యాధిపీడితుల సంఖ్య 7 కోట్లకు చేరుకోగలదని భావిస్తున్నారు. భారత్‌లోని అన్ని రాష్ట్రాలతో పోలిస్తే ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ వ్యాధి మరింత అధికంగా ఉంది. మధుమేహం కారణంగా ప్రతీ నిమిషానికి ఆరుగురు మరణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ 20 మరణాల్లో ఒకటి మధుమేహం కారణంగానే చోటు చేసుకుంటున్నది. మధుమేహం, సంబంధిత వ్యాధుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 32 లక్షల మంది మరణిస్తున్నారు. మధుమేహం ను నిశ్శబ్దహంతకిగా అభివర్ణిస్తారు. దీన్ని నివారించడం అంత తేలిక కానప్పటికీ, కొన్ని రకాల విధివిధానాలు పాటించడం ద్వారా దీన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చు.

మధుమేహం లేదా చక్కెర వ్యాధిని వైద్యభాషలో "డయాబెటిస్ మెల్లిటస్" అని వ్యవహరిస్తారు. డయాబెటిస్ అని కూడా వ్యవహరించే ఈ వ్యాధి, ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల కలిగే అనియంత్రిత మెటబాలిజం, రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయి వంటి లక్షణాలతో కూడిన ఒక రుగ్మత. అతిమూత్రం (పాలీయూరియా), దాహం ఎక్కువగా వేయడం (పాలీడిప్సియా), అతిగా ఆకలి వేయడము (పాలీ ఫేజియా), మంద గించిన చూపు, కారణం లేకుండా బరువు తగ్గడం, బద్ధకం దీని ముఖ్య లక్షణాలు. మధు మేహం లేదా చక్కెర వ్యాధిని సాధారణంగా రక్తంలో మితి మీరిన చక్కెర స్థాయిని బట్టి గుర్తిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం భారత దేశం, చైనా, అమెరికాలలో అత్యధికంగా ఈ వ్యాధి ప్రబలి ఉన్నది. ఈ వ్యాధిని పూర్తిగా తగ్గించే మందులు లేవు. జీవితాంతం తగిన జాగ్రత్తలు తీసుకొన్నట్లయితే దీన్ని అదుపులో ఉంచుకోవడం సాధ్యం.

1921లో ఇన్సున్ అందుబాటులోకి రావడంతో అన్ని రకాలను నియంత్రించడం సాధ్యమయ్యింది. ఆహార అలవాట్ల మార్పు కూడా భాగమయినప్పటికీ, ఇన్సులిన్ ఉత్పత్తి లేని మొదటి రకాన్ని




నియంత్రించడానికి ఇన్సులిన్ ఇంజెక్షన్ ఇవ్వటం తప్పనిసరి మార్గం. రెండవ రకం ఆహార అలవాట్ల మార్పు, ఆంటీ డయాబెటిక్ మందుల వాడకం వల్ల, అప్పుడప్పుడు ఇన్సులిన్ వాడకం వల్ల నియంత్రించవచ్చు. చక్కెర శాతం 400 మి.గ్రా. కన్నా ఎక్కువ కావడం...దీనినే డయాబెటిక్ కీటో అసిడోసిస్ అని కూడా అంటారు. ఈ స్థితిలో ఎక్కువగా దాహం, నాలుక తడారి పోవడం, మత్తుగా ఉండడం, వాంతులు, పొత్తి కడుపునొప్పి, తలనొ ప్పి, తలతిరగడం, విపరీతమైన నీరసం, ఒళ్ళు నొప్పులు లక్షణాలుగా ఉంటాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ దశలో కూడా తాత్సారం చేస్తే మరణానికి దారి తీయవచ్చు.

రక్తంలో చక్కెర శాతం 60 మి.గ్రా కన్నా తగ్గడం..షుగర్ లేదా హైపోగ్లైసి మియా అంటారు. మధుమేహ వ్యాధిని రక్త, మూత్ర పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. సాధారణంగా రక్తంలో చక్కెర శాతం 80 నుంచి 140 మి.గ్రా వరకు ఉంటుంది. ఇంత కన్నా ఎక్కువ ఉంటే చక్కెర వ్యాధి ఉన్నట్లే. ఖాళీ కడుపుతో ఉన్న పుడు చక్కెర శాతం 60 నుంచి 90 ఎంజీ / డీఎల్, తిన్న తరువాత 110 నుంచి 140 ఎంజీ / డీఎల్ ఉండాలి. ఇంతకన్నా ఎక్కు వ ఉంటే చక్కెర వ్యాధి ఉన్నట్లే. చక్కెర వ్యాధికి ఆయుర్వేద మందులు కూడా ఉన్నాయి. భారతీయ ఆహారంలో తీపి, ఉప్పు, పులుపు, వగరు, చేదు, కారం లాంటి ఆరు రుచుల గురించి ప్రధానంగా పేర్కొన్నారు. ఆహారంలో తప్పనిసరిగా ఆరు రుచులు ఉండాలన్నారు. చక్కెర వ్యాధిగ్రస్తులు కారం, వగరు, చేదు, రసాలు కలిగిన కూరగాయలు బాగా తీసుకోవలసి ఉంటుంది. శక్తిని ఇచ్చే అన్నం ఎక్కువగా తీసుకోకుండా, పొట్టు కలిగిన జొన్నరొట్టె, గోధుమ పుల్కాలు, సజ్జ రొట్టె తీసుకుంటే రక్తంలో చక్కెర శాతం పెరగకుండా ఉంటుంది. అలజడి, కోపం తగ్గించుకొని మానసిక ప్రశాంతత కలిగి ఉండాలి. యోగా, ధ్యానం, నడక లాంటివి చక్కెర వ్యాధి రాకుండా నిరోధిస్తాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# అకాల వర్షాలతో రాష్ట్రం అతలాకుతలం

## నెల్లూరును వణికిస్తున్న తుపాన్ వానలు

అమరావతి,నవంబర్14: ఆంధ్రప్రదేశ్‌ను వర్షాలు వదట్లేదు. గత నాలుగైదు రోజులుగా రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో కురుస్తున్న వానలు.. ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పట్టాయని అనుకునేలోపు మరోసారి రాష్ట్రాన్ని వానలు ముంచెత్తనున్నాయి. రెండు రోజుల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడే మరో అల్పపీడన ప్రభావం కారణంగా ఏపీలో మళ్లీ వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా తమిళనాడులను ఆనుకుని వున్న నెల్లూరులో వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈ నెల 13న ఆగ్నేయ అరేబియా సముద్రంలో విలీనమైంది. అలాగే ఈ నెల 16వ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతం లో మరో అల్పపీడనం ఏర్పడనుందని తెలిపింది. దీని ప్రభావంతో 18 నుంచి రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. కాగా, అటు ఇప్పటికే నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో నెల్లూరు నగరంలో లో తట్టు ప్రాంతాలు నీట మునిగాయి. మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జిలోకి వరద నీరు చేరింది. దీంతో మినీ బైపాస్ నుంచి జీటీ రోడ్డులోకి వచ్చేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటు భారీ వర్షాలతో అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి నీరు చేరింది. దీంతో వాహనాలు నీట మునిగాయి. కావలిలో కూడా కుండపోత వర్షం కురిసింది. రెండు రోజుల్లో దాదాపు ఐదు సెంటీమీటర్ల వర్షం పాతం నమోదైంది. ఇటు ఉదయగిరి, కావలి, గూడూరు నియోజకవర్గాల్లో కూడా భారీ వర్షాలు పడుతున్నాయి. తమిళనాడుపై మరోసారి వరుణుడు విరుచుకు పడుతున్నాడు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో.. పలు ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఎన్నో కాలనీలు.. తమిళనాడుపై మరోసారి వరుణుడు విరుచుకుపడుతున్నాడు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో.. పలు ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఎన్నో కాలనీలు జలదిగ్భందంలో ఇరుక్కుని.. బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు జనం.

# ఆలయాల్లో కార్తీక సోమవార రద్దీ

## భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

హైదరాబాద్/అమరావతి,నవంబర్14: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటికిటలాడాయి. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలకు చేరుకుని కార్తీక దీపారాధన చేశారు. విశేష సంఖ్యలో భక్తులు వస్తుండటంతో శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. కార్తీక సోమవారం పరమశివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో విశేష సంఖ్యలో భక్తులు శివాలయాలను దర్శించుకుని దీపాలను వెలిగిస్తున్నారు. వాళ మూడవ కార్తీక సోమవారం నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని శివలాయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయాన్నే భక్తులు శైవక్షేత్రాలకు తరలివెళ్లి కార్తీకదీపారాధన గావించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. వేములవాడ రాజన్న దర్శనానికి సుమారు 6 గంటల సమయం పట్టనున్నది. మూడో కార్తీక సోమవారం సందర్భంగా ఆలయ ముందు భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపారాధన చేస్తున్నారు. గంగాధర మండపం, ఉత్తర శివమాడ వీధిలో కార్తీక దీపాలను వెలిగిస్తున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామి వారి అలంకార దర్శనానికే భక్తులను అనుమతిస్తున్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి, కపిలతీర్థం సహా ఇతర శైవాలయాలు భక్తులతో నిండిపోయాయి. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయానికి కూడా భక్తులు పోటెత్తారు. అన్నవరం సత్యదేవుడి ఆలయంలో అర్ధరాత్రి నుంచే



వ్రతాలు, దర్శనాలు ప్రారంభమయ్యాయి. రాజమండ్రిలో స్నానఘట్టాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పుష్కర ఘాట్, మార్కండేయ ఘాట్, కోటిలింగాల ఘాట్, గౌతిమి ఘాట్‌లలో పెద్దసంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. అలాగే శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దీంతో క్యూలైన్లలో భక్తులు భారీగా బారులు తీరారు. మహిళలు ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు. భక్తుల రద్దీ భారీగా ఉండటంతో లఘు దర్శన ఏర్పాట్లను ఆలయ అధికారులు చేశారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. తెల్లవారుజామునుంచేస్నానాలు ఆచరించి.. ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించారు.

## రాష్ట్ర ప్రభుత్వ సంస్థ 'సింగరేణి'ని కావాలనే నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**అర్థం చేసుకోలేక పోతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్: బోయినపల్లి వినోద్ కుమార్**

**హైదరాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** సింగరేణి సంస్థకు బొగ్గు గనులు దక్కకుండా చేసి, నిర్వీర్యం చేసి చంపేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర చేస్తోందని, కానీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు మాత్రం ఈ కుట్ర ఎందుకు అర్థం కావడం లేదని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. సింగరేణి సంస్థకు బొగ్గు గనులు దక్కకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కోల్ బ్లాక్స్ ను వేలం పాట ద్వారా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు స్పష్టంగా ముందుకు వెళుతోందని వినోద్ కుమార్ తెలిపారు. ప్రైవేటీకరణకు, వేలం పాటకు మధ్య ఉన్న తేడాను ముందు బండి సంజయ్ తెలుసుకోవాలని, ఈ విషయం తమకు స్పష్టంగా తెలుసు అని వినోద్ కుమార్ అన్నారు.



## చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**హుజూరాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్ లో నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థి విద్యార్థినులే ఉపాధ్యాయులు మారి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకొని పాఠ్యాంశాలు బోధించడం జరిగింది. అనంతరం ఆటపాటలకు సాంస్కృతిక




కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ కొండ బత్తిని శ్రీనివాస్, స్టూడెంట్ ప్రిన్సిపల్ సూర్య చంద్రరావు, విద్యార్థి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌతమ ఆశ్రమ పాఠశాలలో బాల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** గౌతమ ఆశ్రమ పాఠశాలలో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో








ఆకట్టుకున్నాయి. వివిధ జాతీయ నాయకుల వేషధారణలు కార్యక్రమంలో ప్రధాన భూమికగా నిలిచాయి. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులంతా ఉల్లాసంగా గడిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణమ్మ కైలాసం తోపాటు ఉపాధ్యాయ బృందం, పోషకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో చిల్డ్రన్స్ డే వేడుకలు

**సికింద్రాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో సోమవారం చిల్డ్రన్స్ డే వేడుకలను పీడియాట్రిక్ సర్జరీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులతో కేకు కట్ చేయించిన వైద్యులు వారికి స్వీట్లు,కానుకలను అందచేశారు. కార్యక్రమంలో డీఎంఈ డా. కె




.రమేశ్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, సీనియర్ రిటైర్ట్ ప్రొఫెసర్ డా. సీ.ఎన్. ప్రసాద్, డా. భారతి, హెచ్.ఓ.డీ. డా. కె. నాగార్జున, డా. కె. శ్రీనివాస్, డా. కవిమోజీ ఇలాఖ్య, సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ మున్సిపల్ కార్యాలయం నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ గ్రంథాలయం వరకు రోడ్డు దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ షాపు యజమానులు పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వినతిపత్రం అందజేసిన కాసుల శ్రీనివాస్, కీర్తి నర్సయ్య, కృష్ణ.



## నగరంలో ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ఫ్లై ఓవర్లు

### ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన మేయర్

**హైదరాబాద్,నవంబర్14(ప్రజామంటలు):** నగరంలో మరిన్ని ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి స్పష్టం చేశారు. ఎర్రగడ్డ మార్కెట్ వద్ద ఐదు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రారంభించారు. నగరంలో మౌలిక వసతులు కల్పన ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. నగరంలో ముఖ్యమైన రద్దీ ప్రదేశంలో ప్రజలకు అనుగుణంగా మరిన్ని ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు అనుగుణంగా నగరాన్ని అభివృద్ధి చేయడానికి,38 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి చెప్పారు. అందులో 8 బ్రిడ్జిలు కంప్లీట్ అయ్యాయన్నారు. అదే విధంగా నగరా ప్రజలకు జనాభాకు అనుగుణంగా నగరంలో మరిన్ని ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు హోంమంత్రి మహమూద్ ఆలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ ప్రభాకర్, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి పాల్గొన్నారు.

## కాకతీయ మెడికల్ కాలేజి ఆవరణలో క్షయ నియంత్రణ కార్యాలయం ఏర్పాటు

**వరంగల్,నవంబర్14(ప్రజామంటలు):** వరంగల్, హనుమకొండ నూతన జిల్లాలుగా ఏర్పడినందున ఎంజిఎం ఆవరణలో గల హనుమకొండ జిల్లా క్షయ నియంత్రణ సంస్థ కార్యలయంను ప్రజల సౌకర్యార్థం కాకతీయ మెడికల్ కాలేజీ ఆవరణలోని డిఆర్టి 10 క్వార్టర్లో ఏర్పాటు చేయడం జరిగింది. టిబి భవనాన్ని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. సాంబశివ రావు , కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఎంజిఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్ , తెలంగాణ రాష్ట్ర టాస్క్ ఫోర్స్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మలతో కలసి ప్రారంభించారు. సమావేశంలో ఎంజిఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం నిర్దేశించిన టిబి వ్యాధి ఎలిమినేషన్ కార్యక్రమం 2025 వరకు సాధించుటలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ లు మరియు ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతలను నిర్వర్తించి క్షయ వ్యాధి ఎలిమినేషన్లో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. సాంబశివ రావు గారు మరియు కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ గారు మాట్లాడుతూ క్షత్ర స్థాయిలో టిబి వ్యాధి పట్ల అవగాహన కలిగించాలని ప్రజలు వ్యాధి నిర్ధారణ, మరియు చికిత్స తీసుకోవడానికి ముందుకు రావాలన్నారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఖా మల్లిఖార్జున్ గారు మాట్లాడుతూ త్వరలో ఈ భవనములో పూర్తి స్థాయి వ్యాధి నిర్ధారణ సేవలు ప్రారంభించడం జరుగుతుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టాస్క్ ఫోర్స్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఖా మల్లిఖార్జున్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్.ఎండి. యాకుబ్ పాషా,వరంగల్ క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సుధర్ సింగ్, కరీంనగర్ క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, నల్గొండ క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## చాచానెహ్రూకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి మర్రి

**సికింద్రాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** దేశ మొదటి ప్రదానమంత్రి దివంగత పండిత్ జవహర్లాల్ నెహ్రు 133 జయంతిని పురస్కరించుకొని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి



బన్సీలాల్ పేట లోని చాచానెహ్రు నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకొని చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. నెహ్రుకు ఉన్న ప్రగతి శీల ఆలోచనలే దేశ సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాయని మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుంటి సత్యనారాయణ, నాయకులు సీపీ.శంకర్, రఘునాథ్ గౌడ్, కిరీటా, కుమార్, వికాస్, వెంకట రాజ్, కాంతారావు, రాజేందర్, మల్లేశ్, రాణాప్రతాప్,పద్మ,నారాయణ, గోపి, పార్శి పరమేశ్, బొజ్జ నర్సింగ్ రావు, సగత్ వాళ్ళ వంశీ, జగదీష్, లక్ష్మన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా సత్య సాయిబాబా వ్రతాలు

**సికింద్రాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా 97వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పద్మారావునగర్ లోని హమాలీబస్తీ హన్మాన్ దేవాలయంలో



మహిళలు సామూహిక సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణాల మద్య భక్తులు శ్రీ సత్యసాయి బాబా నామాన్ని స్మరిస్తూ, వ్రతాలను చేశారు. బాబా భక్తులు ఈసందర్భంగా ప్రత్యేక భక్తి గీతాలతో సామూహిక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్నేండ్లుగా క్రమం తప్పకుండా ప్రతి ఏడాది శ్రీసత్యసాయిబాబా వ్రతాలను నిర్వహిస్తున్నామని శ్రీసాయి విజ్ఞాన్ భారతి కళాశాల కరస్పాండెంట్ సాయిబాబా తెలిపారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పండితులు శేషుకుమార్, బస్తీ నాయకులు రాజు, ఎల్లయ్య, సాయి వెంకటి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమితో రాజగోపాల్ డ్రామాలు

**గొల్లకురుమల పేరుతో ఆర్భాటం**

**మండిపడ్డ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్**

**నల్లగొండ,నవంబర్14(ప్రజామంటలు):** మునుగోడు ఎన్నికల్లో ఓటమిపాలైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గొల్ల కురుమలకు నిధులిస్తలేరని, నిలిపివేశారంటూ దొంగ నాటకాలు ఆడుతున్నాడని ఎంపీ బడుగులు లింగయ్య యాదవ్ మండిపడ్డారు. చౌటుప్పల్ పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 7,600 మంది గొల్ల కురుమల అకౌంట్లలో అందరు డబ్బులు పడ్డాయన్నారు.రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని, గొల్ల కురుమలపై కుట్రపన్ని డబ్బులు రాకుండా ఆపేశారని.. మళ్లీ నిధులు ఇవ్వడం లేదని ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలో ఎక్కడా గొల్ల కురుమలకు పథకాలు లేవని, తెలంగాణ ప్రభుత్వం రూ.12వేలకోట్లతో 75వేల కుటుంబాలకు లక్షల సంఖ్యలో గొర్రెలు అందజేసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రెండో విడుతలో గొర్ల కొనుగోలుకు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పారు.గతంలో రూ.1.25లక్షల సబ్సిడీని ప్రస్తుతం రూ.1.75లక్షలకు పెంచినట్లు ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు గొల్ల కురుమల తరపున ధన్యవాదాలు తెలిపారు. పెన్షన్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

సీఎం కేసీఆర్ మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ ద్వారా నీరుతెచ్చి ఎలోరోసిస్‌ను దూరం చేశారన్నారు. ఇప్పటికే మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డిని తిరస్కరించారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గొల్ల కురుమలకు అన్యాయం చేసింది బీజేపీ పార్టీ అని, ఇంకనైనా దొంగ దీక్షలు, ధర్నాలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు యాదవ్, టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో బిజెపికి గుణపాఠం తప్పదు : రాజస్థాన్ సిఎం గెహ్లాట్

**జయపుర,నవంబర్14(ప్రజామంటలు):** గుజరాత్ ఎన్నికల్లో బిజెపికి ఈసారి గుణపాఠం తప్పదని కాంగ్రెస్ విమర్శించింది. డిసెంబర్ 1 నుంచి 5 వరకు జరుగనున్నాయి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీల మధ్య ఉండబోతుంది. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉంది కనుక గుజరాత్ ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పనున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ అన్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిరుద్యోగం, నాసి మౌలికవసతి గుజరాత్ ప్రజలను బాధిస్తున్నాయన్నారు. ఆయన డిజిఫెస్ట్ 2022 సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఒకప్పుడు రోడ్లు బాగుండేవి, ఇప్పుడు అలా లేవు. విద్యార్థులకు ఉద్యోగాలు దొరకడం లేదు. అవకాశం కూడా ఉండడం లేదు. ఒకవేళ ఉద్యోగం వచ్చినా అతి తక్కువ జీతం ఉంటోంది. ఉద్యోగులు నిరాశతో ఉన్నారు.



## రవీంద్ర ప్లే స్కూల్లో అంబరానంటిన బాలల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల నవంబర్ 14 ( ప్రజామంటలు):** అడ్లూరి పట్టణంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో రవీంద్ర ప్లే స్కూల్ వారి బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల నిర్వాహకులు మరియు డైరెక్టర్స్ జ్యోతి ప్రచురణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు మరియు వివిధ దేవతలు స్వాతంత్ర సమరయోధులు మరియు కార్టూన్ పక్షులు, జంతువుల వంటి వివిధ వేషధారణలు మరియు చిన్నారులు రోడ్ సేఫ్టీ మరియు రైతు ప్రాముఖ్యతను గురించి చేసిన నాటికలు పోషకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి. శ్రీధర్ రావు, బి. హరిచరణ్రావు, కే. సుమన్ రావు, కే. కిషన్ లతో పాటు పోషకులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

**- డిసిసి అధ్యక్షులు అడ్లూరి**

**ధర్మపురి నవంబర్ 14 ( ప్రజామంటలు):** రామయ్యపల్లికి చెందిన సిరిసిల్ల వినోద్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి అంతక్రియలో పాల్గొని, నివాళులు అర్పించి, తన ప్రగాఢ సంతాపాన్ని జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలియజేసినారు.



వినోద్ కుటుంబాన్ని భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చి, మనోధైర్యాన్ని నింపాడు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన ఆయనకు వచ్చే బీమాను ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన విరాళాలు

**భీమదేవరపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని భీమేశ్వర ఆలయంలో ఈనెల 20 నుండి అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న సందర్భంగా





పలువురు విరాళాలు అందజేశారు. ఇందులో భాగంగా భీమదేవరపల్లి మండల ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ 10,116, కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ మాజీ చైర్మన్, వాసవి రైస్ మిల్ ప్రొప్రైటర్ కొమురవెల్లి వాసవి చంద్రశేఖర్ గుప్తా 10,116, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దారుణ సరిత శ్రీనివాస్ 5,004 రూపాయలు అందజేశారు. కార్తీక మాసంలో అన్నదానం చేసిన వారికి విశేష ఫలితాలు భగవంతుడు అందిస్తాడని గురుస్వాములు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమంలో దాతలు భాగస్వాములు కావాలని కోరారు.

## హుదా ఉర్దూ మీడియం పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు

**మెట్‌పల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** పట్టణంలోని హుదా ఉర్దూ మీడియం పాఠశాలలో భారత దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలను సోమవారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తికి సంబంధించిన నాటికలు, నాట్యాలు, చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలలో పలువురు విద్యార్థులు నెహ్రూ జీవిత చరిత్ర పై, ఆయన స్వతంత్ర ఉద్యమంలో, భారత దేశ స్వాతంత్రం అనంతరం దేశ ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలను కొనియాడి ఉపాధ్యాయులచే మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రాయపట్నం ప్రాథమికోన్నత పాఠశాలను

## ఆకస్మికంగా సందర్శించిన వరంగల్ ఆర్జేడి

**ధర్మపురి నవంబర్ 14 (ప్రజామంటలు):** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల రాయపట్నంను సోమవారం రోజున వరంగల్ ఆర్జెడి (రీజినల్ జాయింట్ డైరెక్టర్)



కాటిపెల్లి సత్యనారాయణ రెడ్డి  సందర్శించినారు ఈ సందర్భంగా ఆర్జేడి ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న తొలిమెట్టు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు, అదేవిధంగా తరగతి గది బోధనాభ్యాసన ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ ఉపాధ్యాయులు రొట్టె శ్రీనివాస్ సరిత సంధ్య, విజయ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి బత్తుల భూమయ్య, సీనియర్ అసిస్టెంట్ ఏ. శ్రీనివాస్ తో కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించినారు.



69వ సహకార దినోత్సవం రోజున ధర్మపురి ప్రాథమిక సహకార సంఘంలో జండా ఆవిష్కరించిన అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి

## ఎల్కతుర్తి సిద్దిపేట రహదారికి మహర్దశ

**భీమదేవరపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట, మెదక్ వరకు గల డబుల్ బీటీ రోడ్డుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని జాతీయ రహదారిగా ప్రకటించి, రామగుండంలో ఈనెల 12 న ప్రధాని మోదీ వర్చువల్లో



శంకుస్థాపన చేసిన విషయం విదితమే. 2021 మార్చిలోనే మెదక్, సిద్దిపేట, ఎల్కతుర్తి రహదారిని జాతీయ రహదారిగా (ఎన్హెచ్ 765 డీజీ) ప్రకటించి, నిర్మాణానికి రూ. 1.461 కోట్లు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెదక్ నుంచి సిద్దిపేట మీదుగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వరకు 133 కి.మీ. ఉండగా, దీనిని రెండు ప్యాకేజీలుగా విభజించినట్లు అధికారులు తెలిపారు. మొదటి ప్యాకేజీ మెదక్ నుంచి సిద్దిపేట వరకు 70 కిలోమీటర్లు. కాగా ఇందుకోసం రూ. 882 కోట్లు, రెండో ప్యాకేజీ సిద్దిపేట నుంచి హుస్నాబాద్, హనుమకొండ జిల్లా ముల్కనూర్, ఎల్కతుర్తి వరకు 64 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.579 కోట్లు కేటాయించారు. పట్టణాలు, గ్రామాలున్న ప్రాంతాల్లో ఫోర్ లేన్ కొలతల ప్రకారం రోడ్డు నిర్మించనున్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి

**భీమదేవరపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముల్కనూర్ సహకార సంఘం మేనేజర్



మార్పాటి రాంరెడ్డి అన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండలం కొప్పూర్, విశ్వనాథ కాలనీ గ్రామాల్లో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుర్ సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య, విశ్వనాథ కాలనీ సర్పంచ్ వల్లేపు అనిత రమేష్, ఎంపీటీసీ నాగరాజు, బ్యాంకు డైరెక్టర్ గద్ద ఐలయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

**కోరుట్ల టౌన్ నవంబర్ 14 (ప్రజామంటలు):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు వ్యక్తిత్వం వికాసంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వ్యక్తిత్వ వికాసం నిర్మాణంపై సైలకాజిస్టు శ్రీనివాస్ చే విద్యార్థులకు ఈ సందర్భంగా



విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని చైతన్యపరిచి ఆత్మవిశ్వాసంతో, లక్ష్యసాధనతో చదివి ఉన్నత స్థాయి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.హరీష్ కుమార్, అధ్యాపక బృందం డా. నరేష్ కుమార్, నీరజ, సుఖప్రద దేవి, రాజశేఖర్, శ్రీనివాస్, హుమెర సుల్తానా, సుశీల, రుఖియ నహెద్, మమత, శ్రీలత, రాజ్ కుమార్, ప్రమోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ హక్కులను కాపాడుకోవాలి

- జాతీయ మానవ హక్కుల మండలి నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్
- ఓరుగల్లు గడ్డ మీద ఆత్మీయ ప్రాంతీయ సదస్సు విజయవంతం

**హన్మకొండ నవంబర్ 14 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని చట్టాలపై అవగాహన





కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. హన్మకొండ గంగా గార్డెన్ లో సంస్థ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య అధ్యక్షత వహించిన 10 జిల్లాల వరంగల్ ప్రాంతీయ జాతీయ మానవ హక్కుల మండలి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజలకు న్యాయ సహాయం చేయడానికి మా జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్హెచ్ఆర్సి) ముందుంటుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.... సంస్థ నియమాలను, సేవా కార్యక్రమాలను వివరించారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన తెలంగాణ హైకోర్టు ఎజిపి లు గౌతమ్ కుమార్, శ్రీ రాము లు మాట్లాడుతూ న్యాయమైన సమస్యలు పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రిటైర్డ్ పోలీసు అధికారి సదానందరెడ్డి మాట్లాడుతూ.... సమాజాన్ని ఒక కుటుంబంగా భావిస్తే సమస్యలు ఉండవని, సమస్యలకు మూలాలను కనుగొని న్యాయం, ధర్మం ప్రకారం ఆలోచించాలన్నారు. నేషనల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, సహాయ కన్వీనర్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు పాటి శ్రీకాంత్ రెడ్డి, ఆరే శ్రీనివాస్, సామాజిక కవి, రచయిత సంద బాబు, డా.పద్మజదేవి, విజేందర్ రెడ్డి, బీసీ నాయకులు శ్యామ్ యాదవ్, సంస్థ రాష్ట్ర నాయకులు మహేశ్, డోలి శ్రీకాంత్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బుర్ర రమేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కృష్ణప్రసాద్ నాయకులు రాజేందర్ యాదవ్, మంచాలక్క, రాజు, అసిఫ్ పాషా, నక్క గంగారాం, ప్రదీప్ రావు, జలందర్ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, సామాజిక ఉద్యమకారులు, ఆర్టీఐ కార్యకర్తలు, ఎన్.హెచ్.ఆర్.సి. కార్యకర్తలు, కవులు, కళాకారులు సుమారుగా రెండు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్యం, గాయకులు పాడిన పాటలు, నాటికలు, మిమిక్రి మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఓరుగల్లు గడ్డ మీద ఆత్మీయ ప్రాంతీయ సదస్సు విజయవంతం అయ్యింది.

## ఎమ్మెల్యే రసమయిపై దాడిని ఖండించిన రావుల రమేష్

- బీజేపీ, కాంగ్రెస్ కావాలని చేసిన దాడి
- ఓర్వలేక గుండాలతో దాడి చేయించిన కవ్వంపల్లి
- చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలి

**తిమ్మాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ పై కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ గుండాలు చేసిన దాడిని తిమ్మాపూర్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ తీవ్రంగా కండిస్తున్నామన్నారు.  దాడికి నిరసనగా గుండ్లపల్లి నుండి గన్నేరువరం మండలం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రమేష్  ప్రజలతో మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి అన్నని విమర్శిస్తున్నరా, వ్యతిరేఖిస్తున్నరా, ఎందుకు ఏమి పనిచేయలేదు, ఏ హామీ ఇచ్చి ఏం నెరవేర్చలేదని మండిపడ్డారు. అహర్నిశలు ఎమ్మెల్యే శ్రమిస్తూ ప్రతి ఒక్క పనిని పూర్తి చేసి ముందుకు సాగుతున్నందుకా ఈ దాడి. మనం ఎమ్మెల్యేను ఎందుకు గెలిపించుకుంటాం, కేవలం రాజకీయాల కోసమేనా, కులం కోసమా, మన అభివృద్ధి కోసమా, పేదలకు న్యాయం జరగడం కోసమే కదా అందరి నిర్ణయం. మరి బిజెపి కాంగ్రెస్ ఎందుకు ఈ సామూహిక దాడి చేస్తున్నారు. వారి ఉనికిని చాటుకునేందుకేనా, ఈ దాడులు చూస్తే ఎమ్మెల్యే రసమయి ఎదుగుదల తట్టుకోలేకనే కావాలని దాడులు చూపిస్తున్నారని ప్రజలకు అర్థమవుతుంది. ఎమ్మెల్యే రసమయి మానకొండూరు నియోజకవర్గ తొలి పొద్దు **ప్రజలకు పనిచేస్తున్నందుకా ఈ దాడి.... సాగునీరు ఇస్తున్నందుకేనా ఈ దాడి...? రోగాలు వచ్చి .. ఆస్పత్రుల్లో పడితే.. ఆపరేషన్ల కోసం పైసలిస్తున్నం దుకా ఈ దాడి..?** లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్లి కల్యాణ లక్ష్మి, సీఎం సహాయనిది ఇస్తున్నందుకా ఈ దాడి? మానకొండూరు నియోజకవర్గంలో అహర్నిశలు.. అభివృద్ధి చేస్తున్నందుకా.. ఈ దాడి? ఎవరో ఒకరు చెబితేనే ఎమ్మెల్యేలుగా గెలిపించడానికి ప్రజలు ఏమి అమాయకులు కాదు... ప్రజలకు పనిచేయనోడు. రాజకీయలబ్ది కోసమే ధర్నాలు, దాడులని ప్రోత్సహిస్తే వారికి ప్రజలనుండి ఎదురు దాడి తప్పదు. ఇలాంటి ఏ ఎమ్మెల్యే నైనా ఇంట్లో కూర్చోవలసిందే. ఇది వాస్తవం చరిత్ర పని చేయరు, ప్రజల్లోకి రారు, ఎమ్మెల్యే కావాలే, వారు ఏం చేయనందుకే కదా ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టింది,  గిది కాంగ్రెస్ బిజెపి పరిస్తితి. వారి పని వారు చేయరు. గిట్లనే దాడులు చేస్తారు. ద్వేషంతో దాడుల రాజ్యం సాగిస్తరా అయితే ఇంట్లోనే కూర్చుండి, ఇదే ప్రజల అంతిమ తీర్పు. కాంగ్రెస్ బిజెపికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్యే రసమయిని ఎన్నికల్లో కొట్టడం అంతా సాధ్యం కాదు, అందుకేనా ఈ దాడులు, వీళ్లు అధికారంలోకి వచ్చేది లేదు, అది అయ్యే పనేనా, ఇది పగటి కల మాత్రమే వాస్తవమా... కాదా. బీజేపి, కాంగ్రెస్ పరిస్థితి మానకొండూరు నియోజకవర్గం లో మనుగడ లేదు, ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ ఉనికిని చాటడం అంతా



సులభం కాదు, అందుకే కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కై ప్రజా సంఘాల పేరుతో ఈ దాడి చేశారు. అవునని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. అందుకే ఈ పని చేశారు. అధికారంలోకి వస్తాం అనిచెప్పకునేటోడు ఎవరు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి  అంతకు ముందు ఏ పార్టీలో వెలగబెట్టారు ఎంత మంది కాంగ్రెస్ నాయకులు సపోర్ట్ చేస్తారు, ఎవరికి ఎవరు పని చేస్తారు, అభ్యర్థి ఉంటాడా ఊడుతాడా అతనికే తెలియని పరిస్థితి.బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అసలు.....?అసలు బీజేపీ పార్టీ అభ్యర్థి ఎవరను కుంటున్నారూ, బీజేపిలో ఎన్ని గ్రూపులో అంత మంది ఆ అభ్యర్థికి పని చేస్తారా? ప్రజలు ఏం అమాయకులు కాదు, మహా మహులనే తమ ఓట్లతో బడా నేతలను, ప్రభుత్వాలను గంగల కలిపింద్రు.దాడులకు పాల్పడే వారిని ఎమ్మెల్యేను చేసుకుందామా..?రేపు బిజెపితో కానీ, కాంగ్రెస్ తో కానీ అభివృద్ధి అవుతుందా, ప్రజలకు న్యాయం లభిస్తుందా, అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. మన అభివృద్ధి కోసము మన రసమయి అన్న అంకితం ఇదే మన నినాదం. మానకొండూరు ప్రజలకు కావాల్సింది అంతిమంగా ప్రజలకు న్యాయం. మన మానకొండూరు నియోజకవర్గంలో రసమయి నే ఎమ్మెల్యే ఇప్పటికీ, ఎప్పటికి, మరెప్పటికీ, జయహెూ రసమయి అన్న అని నినాదం రావుల రమేష్.

## మధుమేహం నివారణకు అవగాహన కార్యక్రమం

**మెట్ పల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహం నివారణకు పై కుటుంబ సభ్యుల పాత్ర పై అవగాహన కార్యక్రమంలో భాగంగా  విద్యార్థిని విద్యార్థులతో మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి ర్యాలీగా తీశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం రాకేష్  మాట్లాడుతూ మధుమేహం నివారణ కోసం ప్రతి కుటుంబ సభ్యులలో ప్రతి ఒక్కరి నివారణ కోసం వారి పాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కట్కం రాకేశ్,  క్లబ్ సెక్రటరీ ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి ఇందూర్ రాకేష్, జెడ్సి కోట జీవన్, ప్రోహర్ తుకారాం, నర్సింగ రావు, నాంపల్లి చిన్న శ్రీనివాస్, మహాజన్ శివకుమార్, బొమ్మెల శంకర్, ముత్యం రమేష్, దొంతుల పవన్ కుమార్ , కోటగిరి తిరుమల చారి, మర్రి



భాస్కర్ మ్యానప్రసాద్, రఘుపతిరావు, వ్యంగారపు వెంకటేష్, నర్సింగారావు, వెలుముల శ్రీనివాస్ రావు ఆల్రౌండర్ గంగాధర్, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కథలాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** చాచా నెహ్రూ జయంతి సందర్భంగా అన్ని గ్రామాల పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాండ్రియాల ఎంపి.పి.ఎస్. ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యాపక బృందం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. చాచాకు పిల్లలన్నా, గులాబీలన్నా మహా మక్కువ అని, ఆయన పుట్టిరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. విద్యార్థులు వివిధ రకాల మస్కులు ధరించి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్



వేముల, ఉపాధ్యాయులు విజయ్, త్రిపురసుందరి, నరేష్, పూజ, మానస, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి హుండి లెక్కింపు

**చిగురుమామిడి నవంబర్ 14 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపును సోమవారం రోజున ఆలయంలో దేవాదాయశాఖ పరిశీలకులు పాము సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ ఈ.ఓ. కొండపర్తి రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్




బూట్ల కవితలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గడిచిన ఏడు నెలల వ్యవధిలో స్వామివారికి వచ్చిన హుండీ ఆదాయాన్ని ఆలయ పాలకవర్గం, భక్తులు, ఆలయ అధికారులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో హుండి లెక్కింపు ప్రక్రియ చేయడం జరిగింది, హుండీ ఆదాయం మొత్తం నగదు 2,07,032/- రూపాయలుగా వచ్చాయి, హుండి లెక్కింపు కార్యక్రమంలో హుస్నాబాద్ గోమాత భజన మండలి వారు పాల్గొని సహాయ, సహకారాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ తాళ్లపల్లి సంపత్ కుమార్, ఆలయ ధర్మకర్తలు వంతడుపుల దిలీప్ కుమార్, నాంపల్లి కొమురయ్య, శ్రీరామోజు రాజ్ కుమార్, పతేమ్ పద్మా వీరస్వామి, ఎనగందుల అశోక్, ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, శేషం సత్యనారాయణచార్యులు, సముద్రాల శ్రీనివాసచార్యులు, బొల్లబత్తిని మహేష్, తాళ్లపల్లి చిన్న చంద్రయ్య, బోళ్ల రాజు, మిడివెల్లి వెంకటయ్య, చిట్టంపల్లి కనకయ్య, చిట్టంపల్లి మల్లేశం, కలువాల మొగిలి, కంది రాజయ్య, మావురపు వెంకటయ్య, బొల్లబత్తిని వెంకటేశం, బొల్లబత్తిని రాజు, హుస్నాబాద్ గోమాత భజన మండలి బృందం సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

### యంపి యూపియస్‌కు

## స్థాపూర్‌లో బాలల దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** ప్రాథమికోన్నత పాఠశాల కుస్థాపూర్ లో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మన భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన%శీ% ని



పురస్కరించుకొని నేడు బాలల దినోత్సవమును జరుపుకున్నారు.  ఈరోజు విద్యార్థులు సెల్ఫ్ గవర్నమెంట్ డే లో భాగంగా  ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించడం జరిగింది. విద్యార్థులు ఆట పాటలతో, కోలాట నృత్యాలతో అలరించడం జరిగింది. విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు. దేశ భవిష్యత్ తరగతి గది లోనే రూపుదిద్దుకుంటుంది అంటూ ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు విద్యార్థులకు మంచి సందేశం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, షహభాజ్ హుస్సేన్, శృతి, సునీత, గణేష్, సంజన, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ సుదర్శన యాగం

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోల స్వామి దేవాలయంలో ఏకదశాహ్నిక ఏక కుండాత్మక శ్రీ లక్ష్మీ నారాయణ సుదర్శన యాగం కొనసాగుతుంది. సోమవారం నంబి నృసింహ చార్యులు వారి ఆధ్వర్యంలో



లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న సుదర్శన యాగం నేటికి 5 రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.  ఈకార్యక్రమం వారం పాటు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 9 వరకు వేద మంత్రోచ్చారణలతో దేవాలయంలో కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో  నంబి విజయ పార్థసారథి,నంబి రాంగోపాలచార్యులు, నంబి మధుసూదన చార్యులు. నంబి విష్ణు స్వామి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరిట ఇండ్ల కూల్చివేత

### వారం రోజులైనా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**గొల్లపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో అభివృద్ధి పేరిట రెండు వైపులా రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టినారు ఇందులో భాగంగా గ్రామ ప్రజా ప్రతినిధులు స్వార్థంతో కుట్ర పూరితమైన రాజకీయాలతో



వారికి ప్రతికూలంగా ఉన్న కొంతమంది ఇండ్లు మాత్రమే కూల్చి అనుకూలంగా ఉన్న మిగతా వారి ఇండ్లు కూల్చకుండ జాప్యం చేయడం వల్ల ఇండ్లు కోల్పోయిన భాదితులు రోడ్డుకు అడ్డంగా బండలు, మట్టికుప్పలు, ముళ్ళపొదలు వేసి రాకపోకలకు ఇబ్బంది కలిగేలా నిరసన ప్రదర్శన చేస్తే అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోవడం లేదని ఈసమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇండ్లు కూల్చబడి నిర్వాసితులైన బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని ఇందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా రాకపోకలు స్తంభించి పోవడంతో నంచర్ల దేవికొండ ల్యాగలమర్రి గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఆర్డీవో జగిత్యాల గారికి మరియు ఆర్ అండ్ బి అధికారులకు సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### అండర్ - 17 రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్
## పోటీల్లో "మానస" కు 2వ స్థానం



**గొల్లపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న తమ్మడి శ్రీనివాస్ కుమార్తె తమ్మడి మానస. అండర్ - 17 రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ పోటీల్లో రెండవ స్థానం మరియు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల చొప్పదండి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, వ్యాయామ ఉపాధ్యాయురాల్లు యశోద, శారద లు మరియు తల్లిదండ్రులు, సహచర సిబ్బంది, విద్యార్థు మానస ను పలువురు అభినందిచారు.

### నర్సింగాపూర్ పాఠశాలకు కార్పెట్లు, పుస్తకాలు, పెన్నులు
## పంపిణీ చేసిన లయన్స్ క్లబ్

**జగిత్యాల రూరల్ నవంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల మండలం నర్సింగాపూర్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.




కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ తాటిపాముల సురేష్ పాల్గొని తనవంతుగా పాఠశాలకు కార్పెట్లు అందజేశారు. అదేవిధంగా లైన్స్ క్లబ్ తరఫున విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కందునూరి రాజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సరోజ మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మహేష్, లైన్స్ క్లబ్ బాధ్యులు సిటీ మెన్ సుదర్శన్, సత్యనారాయణ, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వప్నప్రియ, అరుణ, గంగ మోహన్, రాజు చందర్, రవికుమార్, శ్రీనివాస్, విలాసిని ఆపియ భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

### విజ్ డమ్, విద్యా భారతి విద్యా సంస్థలలో
## బాలల దినోత్సవ వేడుకలు


**కొడిమ్యాల నవంబర్ 14 ( ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్, విద్యా భారతి విద్యాసంస్థలలో బాలల దినోత్సవ మరియు చాచా




నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులుగా మారి విద్యా బోధన చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించిన పాటల, ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులను అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు సర్పంచ్ ఏలేటి మమతా నరసింహారెడ్డి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు వద్దు, నగదు ముద్దు
### 16న రౌండ్ టేబుల్ సమావేశమును జయప్రదం చేయండి

**చిల్పూర్ నవంబరు 14 (ప్రజామంటలు):** మండలంలోని లింగంపల్లి గ్రామంలో గొల్ల, కురుమల సమావేశంలో మండల (జియంపిఎస్) కార్యదర్శి ఆవుల ప్రభాకర్ మాట్లాడుతూ చిల్పూర్ మండల గొర్రెలమేకల పెంపకందారుల



సంఘం (జియంపిఎస్) ఆధ్వర్యంలో ఈనెల 16 న బుధవారం చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట అంగడి స్థలంలో గొల్ల, కురుమలకు గొర్రెలకు బదులుగా నగదు బదిలీ ఇవ్వాలని గొల్ల, కురుమలకు మద్దత్తు గా మండలంలోని అన్ని పార్టీల అధ్యక్షులు, ప్రజాసంఘాలు, మేధావులు అందరు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని వారివారి అభిప్రాయాలు తెలియ జేసీ నగదు బదిలీ కోసం గొల్లకురుమలు ఆందోళన చేయుటకు సన్నద్ధం అవుతున్న క్రమంలో మీ అందరి మద్దత్తు తెలిపి గొల్లకురుమలకు అండగా నిలబడాలని కోరుకుంటున్నాము. కావున అన్ని వర్గాల కుల సంఘాల నాయకులు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేముల నవీన్, సుంకరి రాజు, పురమణి లక్ష్మయ్య, ఆవుల శాంతోశీని, నాకిర్త శారద. పురమణి ఐలవ్వ, తుతురు వెంకటయ్య, మారబోయన అఖిల్, పురమణి శ్రీనివాస్, కర్రె బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



గ్రోవార్ సీడ్స్ వారి ఆద్వర్యంలో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామంలో జి.హెచ్.ఎస్. సూపర్ కింగ్ వరి విత్తనరకం పై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.

# చైల్డ్ లైన్ 1098 బాలల హక్కుల వారోత్సవాలు

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** చైల్డ్ లైన్ సే దోస్తీ లో భాగంగా ఈ రోజు గౌరవ జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవి చేతుల మీదుగా చైల్డ్ లైన్ 1098 సే దోస్తీ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. తర్వాత కలెక్టర్ గారు మాట్లాడుతూ... 0 నుండి 18 సం. లోపు బాలబాలికల పట్ల ప్రతి ఒక్కరూ మర్యాద పూర్వకంగా మెలగాలని, వారికి గల హక్కులు అన్ని వారు అనుభవించే విధంగా చూడాలని సూచించడం జరిగింది.అదే విధంగా 0 నుండి 18 సం. లోపు బాలబాలికల కు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలపాలని సూచించడం జరిగింది. బాలబాలికలు అందరికీ వారి యొక్క హక్కులు విధులను ఉపయోగించుకుంటూ ,ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. 18 సం"లోపు బాలబాలికలకు అందరికీ హక్కులు మరియు విధులు ఉపయోగించుకోవాలని సూచించారు. అదే విధంగా బాలురతో పాటుగా బాలికలు కూడా లక్ష్య సాధనలో ముందస్తు వరుసలో ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి డా" నరేష్ గారూ బాలల హక్కుల గురించి వివరిచడం జరిగింది సూచించారు.అదే విధంగా విధంగా 0 నుండి 18 సం"లోపు బాలబాలికల కు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ లైన్ జాతీయ స్థాయిలో పనిచేయు ఉచిత ఫోన్ నంబర్ 1098 కు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, మరియు చైల్డ్ లైన్1098 జిల్లా కో ఆర్డినేటర్ కదారి శ్రావణ్, మరియు చైల్డ్ లైన్1098 మరియు ఐసిపీఎస్ సిబ్బంది,విద్యార్థిని విదపాల్గొన్నారు. భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవి చేతుల మీదుగా చైల్డ్ లైన్ 1098 సే దోస్తీ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ 0 నుండి 18 సం" లోపు బాలబాలికల పట్ల ప్రతి ఒక్కరూ మర్యాద పూర్వకంగా మెలగాలని,వారికి గల హక్కులు అన్ని వారు అనుభవించే విధంగా చూడాలని సూచించడం జరిగింది. అదే విధంగా 0 నుండి 18 సం" లోపు బాలబాలికల కు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలపాలని సూచించడం జరిగింది. బాలబాలికలు అందరికీ వారి యొక్క హక్కులు విధులను ఉపయోగించుకుంటూ ,ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. 18 సం"లోపు బాలబాలికలకు అందరికీ హక్కులు మరియు విధులు




ఉపయోగించుకోవాలని సూచించారు. అదే విధంగా బాలురతో పాటుగా బాలికలు కూడా లక్ష్య సాధనలో ముందస్తు వరుసలో ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి డా. నరేష్ బాలల హక్కుల గురించి వివరిచడం జరిగింది సూచించారు.అదే విధంగా విధంగా 0 నుండి 18 సం.లోపు బాలబాలికల కు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ లైన్ జాతీయ స్థాయిలో పనిచేయు ఉచిత ఫోన్ నంబర్ 1098 కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, మరియు చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ కదారి శ్రావణ్, మరియు చైల్డ్ లైన్ 1098 మరియు ఐసిపీఎస్ సిబ్బంది, విద్యార్థిని విదపాల్గొన్నారు.

# నిబద్ధత, పట్టుదలతో ఏద్కెనా సాధించవచ్చు

- **తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం**

**హైదరాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** అనుకున్నది సాధించడానికి, ఆశించిన రీతిలో బతకడానికి ఏ వైకల్యం అడ్డుకాదని, అలా ఎందరో మహనీయులు ఆదర్శవంతమైన జీవితాలు గడిపారు అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శాస్త్రవేత్తలుగా, నిపుణతగల వైద్యులుగా, విద్యావేత్తలుగా, సామజికవేత్తలుగా సమాజ అభివృద్ధికి కృషిచేసిన మహనీయులు ఎందరో దివ్యాంగులు కావడం గమనించదగిందని ఆయన పేర్కొన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి జవహార్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవం కార్యక్రమం బేగంపేటలోని, మయూర్ మార్గ్‌లోగల దేవనార్ ఫౌండేషన్ ఫర్ బ్లైండ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మశ్రీ" డాక్టర్ ఎ.సాయిబాబా గౌడ్ సభాధ్యక్షత వహించారు. పాఠశాలల కరస్పాండెంట్ ఎ జ్యోతిగౌడ్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. విశిష్ట అతిథిగా ప్రముఖ సామాజికవేత్త పల్లె ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి డా. వకుళాభరణం బహుమతులను అందజేశారు. అమెజాన్ సంస్థ, హెచ్‌పి శ్రీశక్తి క్లబ్ సంస్థలు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించిన నేటి బాలల దినోత్సవంలో విద్యార్థిని, విద్యార్థులకు పలు బహుమతులు, తినుబండారాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ... నేటి బాలలే రేపటి




బావి భారత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. అంధ విద్యార్థినీ, విద్యార్థులకు దేవనార్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలతో పాటుగా నాణ్యమైన విద్యను అందజేయడం గొప్ప విషయం అన్నారు. డా.సాయిబాబా గౌడ్, జ్యోతి దంపతులు చేస్తున్న సామాజిక సేవను ఆయన ప్రశంసించారు. కార్పోరేట్ సంస్థలు, "సిఎస్ఆర్" నిధుల నుండి ఇలాంటి సంస్థలకు విరివిగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఇలాంటి ప్రయత్నాలు సమాజంలో పెద్ద ఎత్తున కొనసాగినప్పుడే సమాజంలో ఆశించిన ప్రగతి సాధ్యమని అన్నారు. విద్యార్థులు, యువత తమ జిజ్ఞాసకు అనుగుణంగా ఎదగాలని, వైకల్యంతో ఆత్మనూన్యత భావంతో నిరాశ పడరాదని ఆయన సూచించారు.

### బిసి కళాశాలహాస్టల్స్ ను సద్వినియోగం చేసుకొని
# జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

**రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు కె. కిషోర్ గౌడ్ ఆదేశం**

**హైదరాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** హైదరాబాద్ జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహన. హైదరాబాద్ జిల్లా లో ఉన్న బిసి కళాశాల హాస్టల్స్ లో చదువుకోని జీవితంలో ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలని అందుకు బిసి శాఖ అధికారులు, వార్డెన్లు, సిబ్బంది అన్ని వసతులను సమకూర్చాలని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు కిశోర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ హైదరాబాద్ జిల్లా అధికారితో కలిసి సమీక్ష సమావేశం లో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 16 విద్యార్థిని, 24 విద్యార్థులు కళాశాల వసతి గృహాలలోని ఖాళీల గురించి, హైదరాబాద్ జిల్లాకు తెలంగాణాలోని అన్ని జిల్లాల నుండి ఉన్నత చదువుల కోసం రాజధానికి వస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండ 40 కళాశాల వసతిగృహాలను హైదరాబాద్ లో ఏర్పాటు చేసి 4030 మంది కళాశాల విద్యార్థులకు భోజనం, వసతిని కల్పించబడుతుందన్నారు. ఈ అవకాశంను ప్రతి గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించి, విద్యార్థిని, విద్యార్థులు బి.సి. వసతి గృహాలలో చేరాలనుకుంటే జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, హైదరాబాద్ జిల్లా కార్యాలయం, 2-3-763/3/1ఏ, మొదటి అంతస్తు, తులసి నగర్, గోల్నక, అంబర్పేట్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో



జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.ఆశన్న, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, ముషీరాబాద్ డివిజన్ కే.సంజీవులు, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, గోల్కొండ డివిజన్ టి. నర్సింహులు, జిల్లాలోని వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలో గ్రంధాలయ వారోత్సవాలు

- **జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి**

**జనగామ నవంబర్ 14 (ప్రజామంటలు)**: సీఎం కెసిఆర్ పుస్తకాలు చదివే తెలంగాణ ఉద్యమం చేశారని పంచాయతీకి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో 55 గ్రంధాలయ వారోత్సవాలు జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించి మాట్లాడుతూ.... అహింస మార్గంలో తెలంగాణ సాధించారని, పుస్తకాలు చదివితే విజ్ఞానం పెరుగుతుందని, యువత ఈ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తాని, జనగామ జిల్లా కేంద్రంలో కొత్తగా మంచి గ్రంథాలయం కట్టడానికి నిధులు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అన్ని రకాల పుస్తకాలు అందించాలనే లక్ష్యంతోనే 1919 లో అఖిల భారత ప్రజా గ్రంథాలయ అసోసియేషన్‌ను స్థాపించడం జరిగిందని అన్నారు. కాలక్రమేణా ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్‌గా మారిందని చెప్పారు. 1968 నవంబర్ 14 నుంచి ప్రతి ఏటా గ్రంథాలయ వారోత్సాలను నిర్వహిస్తోందని వివరించారు. సీఎం కెసిఆర్ కు కూడా గ్రంథాలు చదవడం ఎంతో ఇష్టమని అన్నారు. పుస్తకాలు చదవడం వల్లే కెసిఆర్ ఎంతో తెలివిని సంపాదించారని అన్నారు. ఇంటర్నేట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైనా నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతున్నదని,కానీ పుస్తక పఠనంలో ఉన్న తృప్తి నెట్ సెర్చింగ్‌లో లేదని అన్నారు. సాంకేతిక ఎంత పెరిగినా ఎన్ని కంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయ ప్రత్యేకత కాదు లేదని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణ రెడ్డి, సభాధ్యక్షత వహించగా, కార్యదర్శి వార్షిక నివేదిక చదివారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జనగామ జిల్లా



పరిషత్ చైర్మన్ పాగల సంపత్ రెడ్డి, మున్సిపాల్ చైర్ పర్సన్ పోకల జమున, కౌన్సిలర్స్ వంగాల కళ్యాణి, బొట్ల శ్రీనివాస్, పద్మ, డిఈఓ రాము, డిఐఒ శ్రీనివాస్, రాం ప్రసాద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**కొడిమ్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం



ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రు చిత్ర పటానికి పూలు, పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోది%శీ%చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి మాట్లాడుతూ.... నెహ్రు 1889 నవంబర్ 14 న జన్మించినారని, మొదటి దేశ ప్రధానమంత్రి నెహ్రూ అని, ఆయనకు పిల్లలు అంటే చాలా ఇష్టం అని, అందుకే ఆయన పుట్టినరోజు ను బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మకరంద్

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రములో తారకరామ్ నగర్ లో అడిషినల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగనివాడి కేంద్రములోని



రికార్డులు, పిల్లల ఎత్తుల, బరువుల రికార్డులు పరిశీలించారు. లోప పోషణ ఉన్న పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా లోప పోషణ ఉన్న పిల్లల ఎత్తులు స్టాడియో మీటర్, బరువులను సాల్టర్ స్కేల్ ద్వారా పరిశీలించారు. ఆ లోప పోషణ కలిగిన పిల్లల తల్లి తండ్రులతో మాట్లాడి అవగాహన కలిపించారు. తల్లి, తండ్రులకు పిల్లల పోషణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్వాడి కేంద్రములోని వసతులని పరిశీలించారు. పిల్లల పోషణ పట్ల తగు జాగ్రత్తలను ఎత్తులు, బరువులు నమోదు చేయటములో జాగ్రతలు తీసుకోవాలని, తప్పులు నమోదు చేయరాదని సూచించారు. అదేవిధంగా బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రం పిల్లలతో కేక్ కటింగ్ చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు బాల అమృతంచే తయారు చేయబడిన లడ్డులను మకరంద్ పిల్లలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేష్, సిడిపివో వీర లక్ష్మి, పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.కె. లీడ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు
### చాచా నెహ్రూ ఘన నివాళి

**భీమదేవరపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** చాచా నెహ్రు జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా సోమవారం బాలల దినోత్సవం




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా ముల్కనూర్ ఎస్.ఆర్.కె. లీడ్ స్కూల్లో నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే న్యూ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర్, ముల్కనూర్ ఆదర్శ పాఠశాల, ఏకెవిఆర్ కళాశాలలో భూపతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ ఆర్ కె ప్రిన్సిపల్ మాట్లాడుతూ, నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తూ, నెహ్రూ ఆశయాలను విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.

## గాంధీ ఆసుపత్రిలో డయాబెటిస్ పై అవగాహన ర్యాలీ
### గాంధీ సిబ్బందికి షుగర్, బీపీ టెస్టులు

**సికింద్రాబాద్ నవంబర్ 14 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో సోమవారం వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో డయాబెటిస్ అవేర్ నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డయాబెటిస్ రాకుండా జాగ్రత్తలు, చికిత్స అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన



కల్పించారు. అనంతరం 713 మంది ఆసుపత్రిలోని సిబ్బందికి డయాబెటిస్, బీపీ పరీక్షలను నిర్వహించారు. ఇందులో 203 మంది డయాబెటిస్, హైబీపీ తో బాధపడుతున్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. కార్యక్రమంలో డీఎమ్ఈ డా.కె.రమేశ్ రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ డా.రాజారావు, డిప్యూటి సూపరింటెండెంట్ ప్రొ.శోభన్ బాబు, టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణమోహన్, ఆయా డిపార్ట్ మెంట్ హెచ్ఓడీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శాతవాహన యు.పి.ఎస్. వాణినగర్, జగిత్యాలలో జరిగిన బాల దినోత్సవ వేడుకల్లో స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న చిన్నారులు





జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేసిన తెలంగాణ వికలాంగుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య, మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి, శ్రీశైలం.

## ప్రొఫెసర్ పదోన్నతి పొందిన డా. బిట్ల ప్రభాకర్



**కొడిమ్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం జేఎన్‌టియూ (నాచుపల్లి) ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బిట్ల ప్రభాకర్ గారు 2010 నుండి అసోసియేట్ ప్రొఫెసర్ గా ఈసీఈ విభాగంలో పనిచేస్తున్నారు. ఈ నెల 11న జేఎన్‌టియూ హెచ్ రిజిస్ట్రార్ చేతుల మీదుగా ఉన్నత ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. భవిష్యత్తులో ఎన్నో పదవులు చేపట్టి అందరి విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాట వేయాలని శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.

### సహకార సంఘంలో
## పతాకావిష్కరణ వారోత్సవాలు

**సైదాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ వెన్నంపల్లి సహకార సంఘం లో పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ



సందర్భంగా సహకార సంఘం చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ%ా%. సహకార సంఘాల వ్యవస్థాపకులైన పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా సహకార వారోత్సవాలు నిర్వహించుకోవడం జరిగింది. రైతులకు సహకార సంఘాల ద్వారా లాభదాయకం ఉందని ఆయన తెలిపారు కార్యక్రమంలో పిఎస్ఎస్ డైరెక్టర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం

**సైదాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహభరితంగా పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయుడు కేతిరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థులలో ప్రధానోపాధ్యాయునిగా అవునూరి ఆదిత్య మరియు 26 మంది బాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి. మరియు ఉపాధ్యాయులు జి సత్యం, వి. ప్రవీణ్ కుమార్, టి విజయ, ఎం. శ్రీనివాస్, ఎం. సత్యా, వి. శ్రీనివాస్, పి. శివకుమార్, వి. శారదా దేవి, ఈ. రవీందర్ పాల్గొన్నారు.

### బాలసదనంలోని బాలికలతో బాలల దినోత్సవ వేడుకలు

**జనగామ నవంబర్ 14 (ప్రజామంటలు):** మహిళ పిల్లలు దివ్యాంగులు, వాయువృద్ధుల శాఖ మరియు బాలల పరిరక్షణ విభాగం, జనగామ ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి శ్రీ



జయంతి అధ్యక్షతన జనగామ బాల సదనంలోని బాలికలతో బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ముఖ్యఅతిథిగా కలక్టర్ పాల్గొని బాలికలతో కలిసి కేక్ కట్ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి సీతారాం , జిల్లా సంక్షేమ అధికారి జయంతి , జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్.రవికాంత్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ఉప్పలయ్య, మెంబర్ శ్రీలత, బాలసదనం సూపర్డెంట్ వేరోనికా, ఐసీపీఎస్ సిబ్బంది, స్వప్న రాణి, సోషల్ వర్కర్ ప్రణయ్ అవినాష్ , ఔట్ రీచ్ వర్కర్ రంజిత్, చైల్డ్ సిబ్బంది పద్మావతి, రాజశేకర్, సఖి, రేణుక సిబ్బంది, చిల్డ్రన్ హోమ్ బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు, బాలల దినోత్సవంలో పాల్గొన్న జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర.

# రసమయిపై దాడిని ఖండించిన సాంస్కృతిక కళాకారులు

**జగిత్యాల నవంబర్ 14 (ప్రజామంటలు):** మానకొండూరు శాసనసభ్యులు తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ గారిపై నిన్న జరిగిన దాడిని జగిత్యాల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఈ దాడిని ఒక రాజకీయ దాడిగానే పరిగణించనైనది రసమయి బాలకిషన్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది స్వార్థ రాజకీయాలకై దుండగులను గుండాలను పురమాయించి ఈ దాడి చేయడమైనది ఇలాంటి దాడులకు భయపడే వ్యక్తి కాదు రసమయి బాలకృష్ణ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఉద్యమించడం కొరకు తన ఆటపాటతో చైతన్యపరిచారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తన నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ప్రతి ఇంటికి ఒక బిడ్డ లాగా సేవ చేసిన వ్యక్తిపై రాజకీయంగా తనను తట్టుకోలేమని దురుద్దేశంతోనే ఈ దాడి చేయడమైనదని భావిస్తున్నాం ఇలాంటి దాడులు పునరావృత్తం అయితే తెలంగాణలో ఉన్న యావత్తు కళాకారులందరూ ఏకమై రసమయికి అండగా నిలబడతామని హెచ్చరిస్తున్నాం దాడి చేసిన వారిపై చట్టపరమైనటువంటి కేసులు నమోదు చేయాలని పోలీస్ శాఖ వారిని కోరుతున్న ఇలాంటి దాడులు పూర్తిగా సంఘవిద్రోహ చర్యగానే భావిస్తున్నాం ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో



రాగుల పరశురామ్, గౌడ్, యముడాల మైపాల్, ఎస్వీ మల్లిక్ తేజ, దుర్గానంద్, రాజేందర్ పంచర్ ప్రవీణ్, అశోక్, అర్చన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొన్నారు.

# ఈదుల లింగంపేట స్కూల్లో సైకిల్ పంపిణీ చేసిన జడ్పీ చైర్పర్సన్

**మేడిపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం జెడ్పి హెచ్ ఎస్ ఈదుల లింగంపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తిరుమల్ మరియువారి మిత్ర బృందం ఆధ్వర్యంలో 40 మంది బాలికలకు రూ. 2,25,000/ విలువ గల సైకిల్ లు పంపిణీ చేసిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ విద్యార్థుల అవసరం దృష్ట్యా పాఠశాలను అదనపు తరగతులకు వెంటనే రూ.10 లక్షలు మంజూరు చేశారు. విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అదనపు తరగతులు మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, కె. సత్యనారాయణ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావు, సర్పంచ్ వంగ వెంకటేశం, ఎంపిటిసి దొంతి శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ వంగ బ్రహ్మానందం, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గంద్ర అజేయందర్ రావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ గుంటుక మహేష్,



లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ మంచాల జగన్ పాల్గొన్నారు.

# లేబర్ ఐడీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సైకిల్ మోటార్ ఇవ్వాలి

**జనగామ నవంబర్ 14 (ప్రజామంటలు):** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం మంద సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిసిడబ్ల్యుయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగు ప్రకాష్ తాంద్ర ఆనందం హాజరై మాట్లాడుతూ ఆలిండియా పిలుపులో భాగంగా డిమాండ్స్ డే ను అన్ని మండల కేంద్రాల్లో జరపాల్సిందిగా పిలుపునిచ్చారు. రద్దు చేయబడిన మూడు కేంద్ర చట్టాలను పునరుద్ధరించాలని, నిర్మాణ రంగంలో వాడే ముడి సరుకుల ధరలు తగ్గించాలని అడ్డాలకు స్థలాలు ఏర్పాటు చేసి మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని, కార్మికులకు గృహ నిర్మాణ రుణాలు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు నష్ట పరిహారాలను రెట్టింపు చేయాలని, కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, నమోదు చేసుకున్న కార్మికులందరికీ మోటార్ సైకిల్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో అన్ని మండల కేంద్రాల్లో డిమాండ్స్ డే నిర్వహించవలసిందిగా పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో యాతం సమ్మయ్య, రాగల్ల అంజయ్య, బుగ్గ లక్ష్మి, కళ్లెపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

**సైదాపూర్ నవంబర్ 14 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల్ ఆకునూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగు విధానం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీ పై మొక్కలు,డ్రిప్ సిస్టమ్ ఇస్తుందని అదే విధంగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికపుడు క్షేత్ర సిబ్బంది ద్వారా సాంకేతిక సలహాలు,పంట కొనుగోలు చేసిన తర్వాత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పేమెంట్ నేరుగా రైతు ఖాతాలో జమచేయబడునని,ఈ పంట నాటిన 4వ సం నుండి 30 సం వరకు ఆదాయం పొందవచ్చని అదేవిధంగా అంతర పంటల సాగు ద్వారా కూడా ఆదాయం పొందవచ్చని ఉద్యానవన అధికారి మంజువాణి తెలియజేయటం జరిగింది. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి మంజువాణి, ఏ.ఈ.ఓ.టి. వంశీ,లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ సూర్య, పెర్కపల్లి సర్పంచ్ బి.కొమురయ్య,ఆకునూర్ రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ రాయిశెట్టి చంద్రయ్య, రైతు బంధు సమితి సభ్యులు,గుర్రాల నారాయణ రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, కొల్ల



శంకర్ రెడ్డి, ఈదులకంటి రాజిరెడ్డి, గౌరవేని శ్రీనివాస్,అంబాల కొమురయ్య, రైతులు పాల్గొన్నారు.

### ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

**జమ్మికుంట నవంబర్ 14 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో 69వ అఖిల భారత సహకార వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏటా జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం నాడు సహకార వారోత్సవ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. గ్రామీణ భారతం



సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే సహకార విధానమే చక్కటి మార్గం అని సూచించిన వ్యక్తి అన్నారు. ప్రతి గ్రామంలో ఒక బడి, ఒక సహకార సంఘం ఉండాలనేది ఆయన ఆకాంక్ష అన్నారు. అందుకోసమే జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజున జెండా పండుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు మేరుపాల తిరుపతి రావు, గుజ్జ రాజశేఖర్ రావు, మర్రిపల్లి రాజయ్య, పోతుల సమ్మయ్య, పోసాని లింగరావు, ఏజ్జ తిరుపతి, పింగిలి శ్రీలత, సీఈవో ముదిగంటి ప్రకాశ్ రెడ్డి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### స్ట్రీట్ చిల్డ్రన్స్ మధ్య
## బాలల దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ నవంబర్ 14 ( ప్రజామంటలు):** పద్మారావునగర్ కు చెందిన స్మై ఫౌండేషన్ నిర్వాహకులు సోమవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా రోడ్డు పక్కన ఫుట్ పాత్ లపై నివసిస్తున్న అనాధలైన చిన్నారుల మధ్య ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి పలు రకాల ఫుడ్ ఐటమ్స్ కలిగిన కిట్ లను అందచేశారు. అలాగే పలు



ఆట వస్తువులను అందచేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐడీహెచ్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలను నిర్వహించి, వారికి పలు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. చిన్నారులందరికి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కానుకలను , టీచర్లకు ఫస్ట్ ఏయిడ్ కిట్లను అందచేశారు. విద్యార్థులు పలు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. కార్యక్రమంలో స్మై ఫౌండేషన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లు సంజీవ్ కుమార్, పావని, సభ్యులు అఖిల్, ఇర్ఫాన్, అజయ్ కుమార్, హరీష్, హెడ్మాస్టర్ ఎం. వనిత, టీచర్ జి. విక్రమని సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**భీమదేవరపల్లి నవంబర్ 14 (ప్రజామంటలు):** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి, ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు.



మండలంలోని వంగర గ్రామానికి చెందిన అంబాల కుమారస్వామిని తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామక పత్రాన్ని సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత బహుజన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెప్యాల ప్రకాష్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ తూముల సదానందం, తాళ్లపల్లి అశోక్, మాదుగుల జయపాల్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం జీడికల్ గ్రామంలోని దేవాలయంలో సీతారాముల కళ్యాణానికి జనగామ నుంచి ప్రభాకర్ రావు, సిహెచ్ శ్రీకాంత్, నియమ నిష్టలతో ఆరు ఆడుగుల తులసి మాల అల్లించి ప్రతి సంవత్సరం లాగే శ్రీ సీతారాముల కళ్యాణానికి అందించారు వరుసగా ఐదో సంవత్సరం.

### మార్కెట్ కమిటీ చైర్మన్
## కాంపెల్లి హన్మండ్లుకు ఘన సన్మానం

**గొల్లపల్లి నవంబర్ 14( ప్రజామంటలు):** గొల్లపల్లి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియామకమైన టిఎవైఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంపెల్లి హన్మండ్లు కు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆద్వర్యంలో సోమవారం మార్కెట్ యార్డు లో



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మరిన్ని ఉన్నత పదవులు అదరోహించాలని నాయకులు కోరుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎవైఎస్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, బొనగిరి మల్లారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెరిపోతుల నరేష్, నాయకులు చెవులమద్ది విక్రమ్, మల్లేశ్, సంతోష్, బొల్లారం ధనంజయ్, సుద్దాల శేఖర్, మద్దురి నవీన్, చిర్ర చందు, లింగంపెల్లి రవి,మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తొలిమెట్టు కార్యక్రమం పక్కగా అమలుకు చర్యలు
#### రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్: దేవసేన

**జనగామ నవంబర్ 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ మండలం, చాగల్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన, జిల్లా కలెక్టర్ సి హెచ్.శివలింగయ్య తో కలిసి ఆకస్మిక



తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మన ఊరు మన బడి కార్యక్రమం లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమం అమలు తీరును తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి క్లాస్ జరిగే తీరును స్వయంగా చూసారు, కనీస సామర్థ్యాల సాధనకై తీసుకున్న కార్యక్రమం అని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం దేవరుప్పల మండల కేంద్రం లోని కస్తూరి భా పాఠశాలను తనిఖీ చేసారు. పిల్లలకు అందుతున్న వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఈఓ రాము, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటు తో గాంధీ వైద్యుడు రఘుపతి రెడ్డి హఠాన్మరణం

**సికింద్రాబాద్ నవంబర్ 14 ( ప్రజామంటలు):** గాంధీ దవాఖానలో డెర్మాటలజీ డిపార్ట్ మెంట్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా. కె. రఘుపతి రెడ్డి (59) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం పట్ల గాంధీ ఆసుపత్రి వైద్య సిబ్బంది దిగ్భ్రాంతి చెందారు. సోమవారం డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి, సూపరింటెండెంట్ డా.రాజారావు, హెచ్.ఓ.డీ. నర్సింహారావు నేత, ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రెసిడెంట్ డా. ఎస్. రాజేశ్వర్ రావు లు ఆయన చిత్ర పటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం సాయంత్రం నల్లకుంటలోని తన నివాసంలో ఆయన టీవీ చూస్తూ గుండెనొప్పితో కుప్పకూలిపోగా, వెంటనే సమీపంలోని దవాఖానకు తీసుకువెళ్ళగా అప్పటికే కార్డియక్ అరెస్ట్ తో మృతి చెందినట్లు వైద్యులు చెప్పారని వారు పేర్కొన్నారు. డాక్టర్ రఘుపతికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. అమెరికాలో డాక్టర్ గా పనిచేస్తున్న పెద్దకుమారుడు ఇండియాకు వచ్చాక అంత్యక్రియలు జరుగుతాయని డాక్టర్ నర్సింహారావు నేత తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com